నిష్కర్షయైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 25-09-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 149 రూ॥ 6.00




బీఆర్ఎస్ పార్లమెంటు సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర | కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్. | బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్.

# ఈ ముగ్గిరిని సీఎంలను చేయగలరా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## ఈసారి బీసీ సీఎం అనగలరా! తీర్మానాలు చేస్తారా!!

## ఓసీల రాజకీయ అవసరాల కోసం బీసీలను ముందు పెట్టకండి.

### ▸▸బీసీ వాదం అనగానే సరిపోదు! ▸▸మూడు పార్టీలు ఏక వాఖ్య తీర్మానం చేయాలి.

●పార్టీలు నిర్ణయం ప్రకటిస్తారా! ●నినాదం ఎత్తుకొమ్మని తోలిస్తే లాభం లేదు ●మా పార్టీ గెలిస్తే వీళ్లే సీఎంలని చెప్పండి!

- ●ప్రజల్లో వెనకబడిపోతున్నామని బీసీలను ముందుపెట్టకండి.
- ●తర్వాత కూరలో కరివేపాకులు చేయకండి!
- ●అండగా నిలబడిన బీసీ నేతలను వెనక్కి తోయకండి!
- ●ఓట్ల కోసం బీసీ రాజకీయాలు ఓసిలకు అలవాటే!
- ●ఈసారి అలాంటి చిల్లర రాజకీయాలకు చెల్లు చీటే!
- ●బీసీ ముఖ్యమంత్రి మా విధానం అని ప్రకటించండి.
- ●పార్టీ వేధికగా తీర్మానం చేయండి.
- ●మాట తప్పమని తేల్చి చెప్పండి.
- ●అప్పుడే బీసీ నేతలను సమాజంలోకి పంపండి.
- ●బీసీల భుజం మీద బరువు పెట్టి, సీటేసుకొని కూర్చుంటారని తెలుసు.
- ●బీసీలను అడుగుడుగునా వంచించడం పార్టీలకు అలుసు.
- ●బీసీలకు రాజ్యాధికారం మీద అధ్యయనాలు ఎందుకు చేయరు!
- ●పొరుగు రాష్ట్రాలకు వెళ్లి ఏం రాజకీయాలు అధ్యయనం చేస్తారు?
- ●తెలంగాణలో బీసీల అభ్యున్నతి అంటే బిస్కెట్లు వేయడమా?
- ●అధికారంలో ఉన్నప్పుడు దామాషా లేదు.
- ●ఈసారి బీసీ సీఎం అనకపోతే మీ తమాషాలు చెల్లవు.
- ●లేకుంటే బీసీ నేతలంతా కలిసి రాజకీయ వేధిక ఏర్పాటు చేయాలి.
- ●యాచించడం కాదు, శాశించడం కావాలి.
- ●బీసీ ముఖ్యమంత్రి నినాదం తెలంగాణలో మారుమ్రోగించండి.
- ●ప్రతి బీసీ మన బీసీనే గెలిపిస్తా అని శపథం చేయండి.
- ●అంతరాత్మ ప్రభోదంతో ఓటు వేయండి.
- ●బీసీ రాజ్యం కోసం ఒక్కసారి మన ఓట్లు మన కోసం అని కంకణం కట్టుకోండి.
- ●బీసీల రాజ్యాధికారం ఎందుకు సాధ్యం కాదో చూడండి!

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ రాజకీయాలలో బిసి మబ్బులు కమ్ముకున్నాయి. బిసిల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు కాచుకొని కూర్చున్నాయి. రాష్ట్రంలో ఒక్కసారిగా బిసి నినాదం ఊపందుకున్నది. అన్ని పార్టీలు ఇప్పుడు బిసి జపం చేయని తప్పని పరిస్థితులు నెలకొంటున్నాయి. నిజానికి జాతీయ స్థాయిలో బిసి గణన అనేది రాజకీయ అంశంగా మారి చాలా కాలమైంది. పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి అదే ఆశనిపాతమైంది. అయినా ఆ వేడి తెలంగాణ దాక అప్పటి వరకు రాలేదు. దేశ వ్యాప్తంగా కుల గణన డిమాండ్ ఊపందుకున్న నేపథ్యంలో తెలంగాణలో బిసిల ఐక్యతా రాగం జోరందుకున్నది. అటు కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ వ్యూహాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తోంది. అదే సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనూ బిసి లెక్కలు తేలాల్సిందే అంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గళం విప్పారు. ఇది ఆయన స్వయంగా ఎంచుకున్న అంశమా? లేక పార్టీ వెనకుండి నడిపిస్తున్న విషయమా! అన్నదానిపై స్పష్టత రావాల్సివుంది. ఏది ఏమైనా అన్ని పార్టీలు తీన్మార్ మల్లన్న ఉచ్చులో పడిపోయాయన్నది వాస్తవం. ఇప్పుడు ముందుకు తప్ప వెనక్కి వెళ్లే పరిస్థితి లేకుండా చేయడంలో మల్లన్న మొదటి విజయం అందుకున్నారు. అదే సందర్భంలో అన్ని రాజకీయ పార్టీల కదిలేలా చేశారు. బిసిల అంశంలో అన్ని పార్టీల బిసి నేతలను ఒకే వేధిక మీదకు తెస్తున్నారు. సరిగ్గా తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీలు జేఏసి గూటికి చేరాయి. కాలం గడుస్తున్న కొద్దీ జారిపోయాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఎదురౌతుందా! లేక బిసిల దామాషా ప్రకారం అందాల్సిన సీట్లు అన్ని పార్టీలు ప్రకటించే దాక పోరు జరుగుతుందా! వేచి చూడాలి. అయితే అన్ని పార్టీలు బిసి నినాదం ఎజెండాగా వచ్చే ఎన్నికలలో బరిలోకి దిగాలని ప్రయత్నం చేస్తాయా? లేదా అన్నది కూడా తేలిపోతుంది. బిజేపి గత ఎన్నికల ముందే బిసి. ముఖ్యమంత్రి స్లోగన్ వాడుకునే ప్రయత్నం చేసింది. కానీ ప్రజలు పూర్తిగా విశ్వసించలేదు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ముందుగా ప్రకటిస్తే బిజేపి సీట్ల గెలుపు మరో రకంగా వుండేది. జాతీయ పార్టీలు ముందుగా సిఎం. అభ్యర్థిని ప్రకటించే ఆనవాయితీ లేదని తప్పించుకున్నారు. గెలవాల్సిన చోట ఓటమి మూటగట్టుకున్నారు. చే జేతులా ఎన్నికల ముందు చేతులు ఎత్తేసి చెయ్యి పార్టీకి మార్గం సుగమం చేశారు. తర్వాత తప్పు చేశామని అన్నారు. గత ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లు బిసిల అంశాన్ని ముట్టుకోలేదు. అసలు బిసిలకు రావాల్సిన సీట్లు కూడా కేటాయించ లేదు. ఇప్పుడు తెలంగాణలో బిసి విదానం అమలు చేసే పార్టీకే నూకలుంటాయని బిసిలు బలంగా హెచ్చరికలు జారీ చేయాల్సిన అవసరం వుంది. తాజాగా బిఆర్ఎస్ బిసి అంశం ఎక్కడ కాంగ్రెస్, బిజేపిలు ఎత్తుకొని మళ్ళీ తెలంగాణ రాజకీయాలలో ఏకాకిని చేస్తాయో అని ఉలిక్కిపడింది. బిసి నేతలంతా కలిసి రాజకీయం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దాంతో ఆ పార్టీ నాయకులు సమావేశమై ఎజెండా రూపకల్పన చేశారు. కానీ వాళ్ల ఎజెండా కేసిఆర్ ఎన్నికల నాటికి అమలు చేస్తాడా? అన్నది మాత్రం అనుమానమే. అధికారంలో వున్న పదేళ్ళలో బిఆర్ఎస్ బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యత ఏమి లేదు. మంత్రి వర్గంలో తగిన స్థానం కల్పించింది లేదు. సమాజం నుంచి ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా కేసిఆర్ పట్టించుకున్నది లేదు. పదేళ్ల కాలంలో ఎంతో మంది ఓసి నాయకుల మీద ఎన్ని ఆరోపణలు వచ్చినా స్పందించలేదు. కానీ బిసి అయిన ఈటెల రాజేందర్ ను పార్టీ నుంచి తరిమేశాడు. ఉప ముఖ్యమంత్రి రాజయ్యను పదవి నుంచి దించేశాడు. బిసి.బిడ్డ కొండా సురేఖకు టికెట్ ఇవ్వలేదు. ఇలా బిసిలకు అనేక రకాలుగా కేసిఆర్ అన్యాయం చేశాడు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి వేధిక మీద దళితుడే ముఖ్యమంత్రి అని వందల సార్లు చెప్పాడు. అధికారంలోకి రాగానే మాట మార్చాడు. మంత్రి వర్గంలో తగిన ప్రాధాన్యత కూడా కల్పించలేదు. అలాంటి కేసిఆర్ ఇప్పుడు బిసి నినాదం ఎత్తుకుంటే ప్రజలు నమ్మకపోవచ్చు. స్వయంగా కేసిఆరే బహిరంగంగా ప్రకటించే అవకాశం లేదు. ఒకవేళ ప్రకటించినా ప్రజలు నమ్ముతారనే నమ్మకం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో తాము ఎలాగైనా అధికారంలో వస్తామనే కలలు కేసిఆర్ కంటున్నారు. అందుకే తెలంగాణ ఏం జరుగుతున్నా ఆయన నోరు మెదపడం లేదు. కేసిఆర్ ను ఓడించి తప్పు చేశామన్న భావనలో ప్రజలు పశ్చాత్తపపడాలని కోరుకుంటున్నాడు. మళ్ళీ కేసిఆరే రావాలని ప్రజలు నిర్ణయం తీసుకుంటారని అనుకుంటున్నాడు. కాకపోతే ప్రజల్లో నాయకులు వుండాలన్న ఆలోచనతో బిసి నాయకుల సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కొన్ని గేమ్ మొదలుపెట్టారు. సహజంగా ఏ రాజకీయ పార్టీ అధినేత అయినా తానే ముఖ్యమంత్రిగా వుండాలనుకుంటారు. ప్రాంతీయ పార్టీలలో ఇతరులను ముఖ్యమంత్రులను చేయడం జరగదు. బిఆర్ఎస్ లో అది ఎప్పటికీ సాధ్యం కాదు. అయినా బిసి విధానం ప్రకటించాలనుకుంటే ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ను సిఎం అభ్యర్థిగా ప్రకటించాలి. బిసిల వాదం వినిపించాలనుకున్నప్పుడు కచ్చితంగా వచ్చే ఎన్నికలకు ముందే బిసి ముఖ్యమంత్రి అభ్యర్థులను ప్రకటించాలి. కాంగ్రెస్ పార్టీలో ఉద్యమకారుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మించిన బిసి నాయకుడు లేడు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి వుంటే మంత్రి పేరు ప్రకటించాలి. అలాగే బిజేపి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి అని ప్రకటిస్తే చాలు. ఎందుకంటే తెలంగాణలో బిజేపి బలపడడానికి ప్రధాన కారణం ఎవరు? అని ఏ ఒక్కరినీ ప్రశ్నించినా బండి సంజయ్ అని టక్కున సమాధానం చెబుతారు. ఇలా ముగ్గురు నాయకులు మూడు పార్టీలలో వున్నారు. ఈ ముగ్గురిని సిఎం అభ్యర్థులుగా ఆయా పార్టీలు చేయగలవా? ఈసారి బిసి సిఎం అనగలరా! తీర్మానాలు చేస్తారా!! అందుకు అవసరమైన విధివిధానాలు ప్రకటిస్తామని చెప్పగలరా? నిక్కచ్చిగా ఇదే మా నిర్ణయం అని పార్టీలు ప్రకటిస్తాయా! రాజకీయ అవసరాల కోసం బిసి నాయకులను ముందు పెట్టి బిసి వాదం అనగానే సరిపోదు! మన పార్టీ ఎక్కడ వెనుకబడి పోతుందో అన్న ఆందోళనతో నాయకులను ముందుకు తోయొద్దు. ఒకవేళ పార్టీల ఆదేశాలు లేకుండా రాజకీయ పార్టీలలో వుంటే బిసి నాయకులు తమ విధానం ఇదీ అని ప్రకటించగలరా? ఒక అడుగు ముందుకేసి బిసిలకు ఎక్కువ సీట్లు ఇస్తామని ఇప్పుడు మాట్లాడే బిసి నేతలకు ఎన్నికల నాడు ఆ పార్టీలు టిక్కెట్లు ఇస్తాయా? తెలంగాణలో బిసి విధానంతో పార్టీలు నినాదం ఎత్తుకొమ్మని తోలిస్తే లాభం లేదు. మా పార్టీ గెలిస్తే వీళ్లే సిఎంలని చెప్పండి! రాజకీయంగా ప్రజల్లో వెనకబడిపోతున్నామని గ్రహించి బిసిలను ముందుపెట్టకండి. ఈ విషయాన్ని ఆ పార్టీలలో వున్న నాయకులు బాగా ఆలోచించి ముందుకు రావాలి. తర్వాత బిసిలను కూరలో కరివేపాకులు చేయాలనే అన్ని పార్టీలు చూస్తాయి. దేశంలో మూడు సార్లు, నాలుగు సార్లు, వరుసగా ముఖ్యమంత్రులు అయిన వాళ్లు ఎంతో మంది నాయకులున్నారు. కానీ కేసిఆర్ ను రెండో సారికే ఎందుకు దించేశారో ఇప్పటికీ మధనం జరుపుకోవడం లేదు. ప్రజలేం అమాయకులు కాదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల కోసం అర్రులు చాచలేదు. కేసిఆర్ ను దించేయాలనుకున్నారు. ఆ స్పష్టత కనిపిస్తున్నా కేసిఆర్ అతి విశ్వాసానికి పోయారు. దెబ్బ తిన్నారు. పార్లమెంటు ఎన్నికలలో అందుకే మరింత ఘోర పరాభవం మూటగట్టుకున్నారు. ప్రజల్లో లేని నాయకుడు ఎప్పుడూ ప్రజా సేవకు పనికి రాడు. సరిగ్గా ఏపిలో కూడా అదే తీర్పు ఇచ్చారు. అయినా కేసిఆర్ ప్రజల కోసం బైటకు రాలేదు. ఒకవేళ ప్రజలు మళ్ళీ అధికారం ఇచ్చినా ఆయన జనం ముఖం చూడరు. పైగా అన్ని వర్గాలకు మేలు చేశానన్న భ్రమలో వున్నాడు. ఇతర వర్గాలను రాజకీయంగా ఎదగకుండా చేశాడు. వాళ్లు ముందుకొస్తే తన సీటుకు ఎసరొస్తుందనుకున్నాడు. అందుకే ప్రజలు కేసిఆర్ ను పక్కన పెట్టారు. ఇంకా ప్రజలు కేసిఆర్ ను నమ్ముతారనుకోవడం వృధా ప్రయాస. తనకు ఉద్యమ సమయంలో ఎంతో అండగా వున్న ఎంతో మంది బిసి నేతలను తర్వాత వారి ఉనికి ప్రశ్నార్థకం చేశాడు. ఓట్ల కోసం బిసి రాజకీయాలు ఓసిలకు అలవాటుగా మారింది. ఈసారి ఈసారి అలాంటి చిల్లర రాజకీయాలకు చెల్లు చీటే! పాడాల్సిన సమయం వచ్చింది. ఏ పార్టీ అయితే బిసి ముఖ్యమంత్రిని ప్రకటిస్తుందో ఆ పార్టీకే మనుగడ కనిపిస్తోంది. అందుకే బిసి ముఖ్యమంత్రి మా విధానం అని ప్రకటించండి. పార్టీల వేధికగా అన్ని పార్టీల అధినేతలు తీర్మానం చేయండి. మాట తప్పమని తేల్చి చెప్పండి. అప్పుడే బిసి నేతలను సమాజంలోకి పంపండి. బిసిల భుజం మీద బరువు పెట్టి, సీటేసుకొని కూర్చుంటారని తెలంగాణ సమాజానికి తెలియంది కాదు. బిసిలను అడుగుడుగునా వంచించడం పార్టీలు వంచించడం చూడంది కాదు. బిసిలకు రాజ్యాధికారం మీద అధ్యయనాలు ఎందుకు చేయరు! ఆ దిశగా అడుగులు వేయరెందుకు? పొరుగు రాష్ట్రాలకు వెళ్లి ఏం రాజకీయాలు అధ్యయనం చేస్తారు? ఈ మాట చెప్పడానికి కనీసం ఇంగితం వుండాలి. బిసిల జనాభాను బట్టి సీట్లు కేటాయిస్తామని చెప్పడానికి అధ్యయనాలు అవసరమా? కాలయాపన, ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప మరేమీ జరగదు. బిసిలు అంత అమాకులు కాదు. ఈసారి బిసి సిఎం అనకపోతే మీ తమాషాలు చెల్లవు. ఎట్టి పరిస్థితుల్లోనూ మూడు పార్టీలు ఏక వాఖ్య తీర్మానం చేయాలి. లేకుంటే బిసి నేతలంతా కలిసి రాజకీయ వేధిక ఏర్పాటు చేయాలి. పార్టీలకు హెచ్చరికలు జారీ చేయాలి. యాచించడం కాదు, శాసించడం బిసిలు అలవర్చుకోవాలి. బిసి ముఖ్యమంత్రి నినాదం తెలంగాణలో మోత మోగించాలి. బిసి సభలు, సదస్సులు, అడుగడుగునా నిరంతరం ఏర్పాటు చేయాలి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బిసి ఉద్యమాలు రావాలి. ప్రతి బిసి మన బిసినే గెలిపిస్తా అని శపథం చేయాలి. అంతరాత్మ ప్రభోదంతో ఓటు వేయాలి. బిసి రాజ్యం కోసం ఒక్కసారి మన ఓట్లు మన కోసం అని కంకణం కట్టుకోవాలి. బిసిల రాజ్యాధికారం ఎందుకు సాధ్యం కాదో తేల్చుకోవాలి. సై అంటే సై అంటే తప్ప బిసిలు అధికారంలోకి రారు. బిసిలకు రాజ్యాధికారం దక్కదు.





నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



బుధవారం 25-09-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 149 రూ॥ 6.00




5 లో

## ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం

- వచ్చేనెల 16వ తేదీకి విచారణ వాయిదా
- ఆ రోజు సీఎం రేవంత్ సహా నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలి





# ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

### గవర్నర్‌ను కలిసి విన్నవించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,నేటిధాత్రి:
ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.



## రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

### ధాన్యం కొనుగోలుపై కీలక ప్రకటన

అమరావతి,నేటిధాత్రి:
ఏపీ ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది. వికేంద్రీకరణ విధానంలో ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రైతుసేవా కేంద్రాలు, ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని ఈ -పంట, ఈ కేవైసీ ద్వారా రైతులు, కౌలు రైతుల వివరాలను ధాన్యం కొనుగోళ్లకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ అనుసంధానంతో ఇ-పంట , ఈ -కేవైసీ ద్వారా రైతుల ఖాతాల్లోకి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన చెల్లింపులు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, ఏపీ మార్క్‌ఫెడ్ సంస్థలు రాష్ట్రస్థాయి ధాన్యం కొనుగోళ్లకు నోడల్ సంస్థలుగా పనిచేస్తాయని స్పష్టం చేసింది. ధాన్యం కొనుగోలు లావాదేవీల్లో ఉన్న రైస్ మిల్లర్లు కూడా ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో నమోదు కావాలని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర కామన్ వెరైటీ క్వింటాలుకు రూ.2300 , గ్రేడ్ ఏ రకానికి రూ.2320 క్వింటాలుకు చెల్లించాలని తెలిపింది. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు స్పష్టం చేసింది. సేకరణతో సహా, మిల్లింగ్ ఆపరేషన్లపై పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు, జేసీలను ఆదేశిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## కర్నాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టులో చుక్కెదురు

### ముడా విచారణపై గవర్నర్ నిర్ణయానికి సమర్థన

బెంగుళూరు,నేటిధాత్రి:
కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు.. హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను

5 లో



- సీఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు
- కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసులుబాటు
- ఇంటింటికి వెళ్ళి కందువాలు కప్పి చేర్చుకోలేదా
- ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా
- పార్టీ సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

హైదరాబాద్,నేటిధాత్రి:
హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ

5 లో



## సనాతన ధర్మంపై మాట్లాడితే సహించం



- లడ్డూ అపవిత్రంతో మనసులు గాయపడ్డాయి
- సెక్యులరిజం అంటే వన్‌వే కాదు..టూ వే
- పొన్నవోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి
- ప్రకాశ్ రాజ్ నీతులు చెప్పడం మానండి
- ధర్మారెడ్డి ఎక్కడ గయబ్ ఆయ్యారో తెలీదు
- ధర్మానికి అపసచారం జరిగినప్పుడు హిందువులు గొంతెత్తాలి
- విజయవాడ కనకదుర్మమ్మ పాదాల చెంత.. పవన్ కళ్యాణ్ ఆవేదన

విజయవాడ,నేటిధాత్రి:
సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘాటుగా హెచ్చరించారు. తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి.. లేకుంటే మౌనంగా ఉండాలంటూ వైసీపీ నాయకులకు చురకలం టించారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరన్నారు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుందని, ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడా లని చెప్పారు. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైందని చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్.. విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలో మెట్లను శుభ్రం చేశారు. ఆ తర్వాత మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్చా రణల మధ్య మెట్ల పూజ చేశారు. అనంతరం కనకదుర్గమ్మను

5 లో



## ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయండి

### కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డిమాండ్

- పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నారు..
- ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం..
- ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా?
- ప్రియాంక గాంధీ గారు మీరైనా ఇచ్చిన మాట మీద నిలబడతారా? : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్ ,నేటిధాత్రి:
ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

5 లో

## అమృత్ టెండర్లపై వదిలిపెట్టేది లేదు

- ప్రాజెక్టుల టెండర్ల పేరుతో కుట్రలకు తెర
- ముడుపులు వచ్చే పనులపై రేవంత్ దృష్టి
- ప్రకటన విడుదల చేసిన మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే భారీగా ముడుపులు

## ప్రజారోగ్యంపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

### ఎక్స్‌లో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. ఎవడి చావు వాడు చస్తాడని, తమకేం సంబంధం అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తిస్తోందని చురకలంటించారు. మంగళవారం కెటిఆర్ తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. జనాలు రోగాలు, నొప్పులు, వ్యాధులతో బాధలు పడుతుంటే జనానికి చలనం లేదని ఎద్దేవా చేశారు. జనాలు జ్వరంతో చస్తుంటే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని కెటిఆర్ దుయ్యబట్టారు. విష జ్వరాలు విజృంభించి ప్రజలు ఒళ్లు, ఇళ్లు గుల్ల చేస్తుంటే పట్టించుకునే నాథుడే కనిపించడంలేదన్నారు. బస్తీలకు సుస్తీ చేసిందని, పల్లెలు మంచం పట్టినా కూడా వైద్యారోగ్య శాఖకు చీమకుట్టినట్టు కూడా లేదని చురకలంటించారు. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, ప్రభుత్వ శాఖలు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదని కెటిఆర్ మండిపడ్డారు. ప్రాణాంతక రోగాలు పట్టి పీడిస్తుంటే అరికట్టాల్సిన ప్రభుత్వం అడ్రస్ లేదని ఎద్దేవా చేశారు.



## మహిళలకు అండగా నిలవండి

- నెలసరి సెలవులు తప్పనిసరి
- ఐక్యరాజ్యసమితో గళమెత్తిన ప్రియదర్శిని

న్యూయార్క్,నేటిధాత్రి:
నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో

5 లో

## హైడ్రాపై ప్రభుత్వానికి సీపీఐ నేత హితవు



హైదరాబాద్,నేటిధాత్రి:
హైడ్రా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సీపీఐ సెక్రెటరీ కూనంనేని సాంబశివరావు పలు సూచనలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా పేరిట ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని హితవుపలికారు. గ్రేటర్ హైదరాబాద్ లాంటి సిటీలో అనేకమంది పేదలు నివాసం ఉంటున్నారని తెలిపారు. మూడు భాగాలుగా పేద వారు, మధ్య తరగతి, సంపన్నులను గుర్తించి కూల్చివేతలు చేయాలన్నారు. మంచి కోసం మొదలు పెట్టిన పని రేపటి రోజున ఇతర అంశాలకు దారి తీసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు సీపీఐ ఆధ్వర్యంలో సిటీలో అనేక చోట్ల చాలామంది పేదలు ఇళ్ళు కట్టుకున్నారని.. అలాంటి వాళ్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూసి వ్యవహరించాలన్నారు.
ఖమ్మం జిల్లా మంత్రుల అత్యాశతో నాగార్జునసాగర్ కెనాల్‌కు రెండు చోట్ల గండి పడడం వాస్తవమన్నారు. “నేను మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మంతో పాటు మన జిల్లాకు కూడా నీళ్లు అందించా. మా హయాంలో సాగర్ కాలువకు గండి పడితే ఏడు రోజుల్లో పూర్తి చేశాం.. ఇప్పుడు 20 రోజులైనా దిక్కు లేదు. మీరు తెచ్చిన జీవో 33 వలన సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు ఎక్కువ నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అప్పుడే పోలీసు రాజ్యం మొదలు పెట్టిండ్రు. వాళ్ల తప్పులపై ప్రశ్నించిన.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు” అని కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పలు కార్పొరేషన్ల పదవులు భర్తీ

- ఆంధ్రప్రదేశ్ లో 20 కార్పొరేషన్ లకు చైర్మన్ లను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- టీడీపీ 16 , జనసేన 03 , బీజేపీ 01



అమరావతి,నేటిధాత్రి:
ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, సభ్యులను నియమించింది. ఈ నియమకాల్లో తెదేపాతో పాటు భాజపా, జనసేన నేతలకు ప్రాధాన్యం కల్పించారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా తెదేపా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను ప్రభుత్వం నియమించింది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్, శాప్ ఛైర్మన్‌గా రవినాయుడును ఎంపిక చేసింది. మొత్తం 99 మందితో జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేశారు. యువతకు ప్రాధాన్యం

5 లో


రిపోర్టర్లు కావలెను

గత“20 సంవత్సరముల”నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న “నేటిధాత్రి” దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో “స్టాఫ్ రిపోర్టర్లు”మరియు“మండల రిపోర్టర్లు” కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
25-09-2024 బుధవారం

## ఎన్ఎస్ఎస్ అవతరణ దినోత్సవం

**కేయూ క్యాంపస్, నేటిధాత్రి :**
యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోఎన్ ఎస్ ఎస్ అవతరణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ దేశ సేవలో ముందుండాలని సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని అలాగే గ్రామాలలో వివిధ కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సుంకరి శ్రీదేవి, చందులాల్ మరియు డాక్టర్ కనకయ్య



మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మృతుల కుటుంబాలను పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
మొగుళ్ళపల్లి మండలం,పాత ఇస్సీపేట గ్రామ వాస్తవ్యులిలు జన్నే రాజు గారి కుమార్తె జన్నే సాయి శ్రీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి, జన్నే రాజుకి ధైర్యం చెప్పిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బల్గురి తిరుపతి రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్,మార్కెట్ కమిటీ



డైరెక్టర్ వెంకట్ రావు,గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య,సీనియర్ నాయకులు శ్రీనివాస్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ మొరం దందా





- ♦సహజ వనరులను లూటీ చేస్తున్న పట్టించుకోని అధికారులను సస్పెండ్ చేయాలి
- ♦సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల టేకుమట్ల మండలాల్లో ఎర్ర మట్టి మొరం దంద చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు అనంతరం మాట్లాడుతూ ఉన్నటువంటి టేకులబోడు కంపబోడు జొన్నల రాశి బోర్డు నవోపేట శివారులోని జొన్నలరాశి బోర్డు సర్వేనెంబర్ 257 ప్రభుత్వ భూమి 18 ఎకరాలు కలిగి ఉన్నది. 236 బై ఏ లో ఎనిమిది ఎకరాలు 276మూడు ఎకరాలు 237 బై %ూ% 12 ఎకరాలు 276 బై వన్ లో మూడు ఎకరాలు 278లో 23 ఎకరాల భూమిని మొత్తం 68 ఎకరాలు భూమిని ఎవరెస్ట్ మైనింగ్ పేరిట అక్రమంగా ఆక్రమించుకొని గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థలో నమోదు చేసుకుని కోట్లాది రూపాయల మోరాన్ని మట్టిని ఎలాంటి శ్రమ లేకుండా పెట్టుబడి లేకుండా అక్రమంగా.. దోసక పోతున్నారు తక్షణమే సర్వే నిర్వహించి ఈ గుట్టను కాపాడాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేస్తా ఉన్నాం ... ఇందు నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరట.. పేరు నమోదు చేసుకొని 284 బై ఏ లో 10 ఎకరాలు 285 బై బి లో నాలుగు ఎకరాలు 286 బై బి లో నాలుగు ఎకరాలు 286 బై బిలో ఎకరాలు.. 286 బై బి లో ఎనిమిది ఎకరాలు 286 బై ఏలో 10 ఎకరాలు 287 బై ఎలో 21 ఎకరాలు మొత్తం 57 ఎకరాలు ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు విలువ చేసే ఎర్ర మట్టిని తరలిస్తున్నారు వీళ్లకు సహకరిస్తున్న మైనింగ్ అధికారులను రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం సహజ వనరులను కాపాడకుండా అప్పనంగా సొమ్ము చేసుకుంటా ఉంటే కొంతమంది వ్యక్తులు...చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారు గత ప్రభుత్వంలో ఇలాగే జరిగింది ఈ ప్రభుత్వంలోనే మార్పు జరుగుతుంది అనిప్రజలు కోరుకుంటున్నారు కానీ జరగడం లేదు రెండు మండలాల్లో చలి వాగు పరివాహ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు ఇలా రోజు రోజుకు సహజ వనరులు తరిగిపోతున్నాయి ఈ అక్రమ దందను ఆపాలని సమగ్ర సర్వే నిర్వహించి ఈ మూడు గుట్టలను కాపాడాలని పశువులకు మేత కూడా దొరకని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం తక్షణమే చర్యలు చేపట్టాలని కళ్ళముందే నడుస్తున్న దందా అరికట్టాలని డిమాండ్ చేస్తా ఉన్నాం పార్టీ ఆధ్వర్యంలో జెండాలు పాతు తాము ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం పరిశ్రమలు నెలకొల్పాలని అనితెలియజేస్తున్నాను ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం.

## ఉచిత కంటి పరీక్షల శిబిరం

### డాక్టర్ బి.ఎస్.రావు భవన్, హెచ్ బి కాలనీలో కంటి పరీక్షల క్యాంపు..

**కాప్రా, (జవహర్ నగర్), నేటిధాత్రి :**
శ్రీ చైతన్య పాఠశాల డాక్టర్ బి ఎస్ రావు పేరు మీద స్థాపించిన మొట్టమొదటి బాలికల వసతి గృహం కో ఎడ్యుకేషన్ డేస్ కాలర్ బ్రాంచ్ నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం సెప్టెంబర్ నెలలో భాగంగా హెల్తీ ఇండియా ను నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ ఏజీఎం కృష్ణ మాట్లాడుతూ.. ఆరోగ్య సంరక్షణకు శారీరక మానసిక దృఢత్వానికి సరైన పౌష్టికాహారం, సరైన నిద్ర, యోగ, స్వచ్ఛమైన గాలి, తగు మోతాదులో నీరు తప్పక అవసరమని తెలియజేశారు. ప్రిన్సిపల్ మల్లిక బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతిరోజు పి ఈ టి ల సహకారంతో జరిగే యోగ, ఫిజికల్ యాక్టివిటీలు, విద్యార్థినులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దీని ద్వారా విద్యార్థుల ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు పం



డ్లు, గుడ్లు, పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని ఏవోలు మూర్తి, శ్రీకాంతులు తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని గుర్తించి ప్లానెట్ ఆప్టిక్స్ వారి సౌజన్యంతో కంటి పరీక్షల క్యాంపు, దంత సంరక్షణ వాటి విలువలు తెలియజేసేందుకు ఉచిత దంత పరీక్ష క్యాంపు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శకుంతల, సౌజన్య ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని పాఠశాల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు వినియోగించుకున్నారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ప్రతి నెల ఒక అంశంతో విద్యార్థులతో అవగాహన పెంచడానికి స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంని నిర్వహిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏజీఎం కృష్ణ, ఆర్ ఐ శ్రీరామ్ రెడ్డి, హరి, కోఆర్డినేటర్ రవి, ప్రిన్సిపల్ మల్లిక, బాలరాజు, డీన్స్ పవన్ సుభాష్, సతీష్, రేణుక, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం

**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల సంబంధించిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి తెలియజేశారు. పభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ బిల్డింగ్ కోరకు, ల్యాబ్ %ఽ% ఎక్యూమెంట్స్ , గ్రంథాలయం బుక్స్ గురించి తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో మాట్లాడి మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో



సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర, కళాశాల సిబ్బంది జిల్లా నోడల్ ఆఫీసర్ ఇంటర్ విద్య %ఎ% వెంకటేశ్వర రావు, ఇంఛార్జి ప్రిన్సిపాల్ %ణ%. సుధాకర్ రెడ్డి , లైబ్రేరియన్ %ఖ%. గరుడా చలం, సీనియర్ అసిస్టెంట్ %దీ% రత్న, ల్యాబ్ అసిస్టెంట్చిన్న వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మోడెం వంశీకి ఆర్థిక సహాయం అందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్

**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికాలోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు గాను 1,60,000 రూపాయలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసి ఉండగా రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డి చొరవతో, పట్నం అనుషా రెడ్డి ఒక లక్ష ఆర్థిక సాయం అందించడం జరిగింది. మిగతా 60 వేల రూపాయలు అవసరం ఉండగా, ఎటపాకలో మేడ్వాయి కు చెందిన రామకృష్ణ రాజు ద్వారా వసుధ ఫౌండేషన్ వారికి, 19 -09 -24 న వ్రాత పూర్వకంగా అసోసియేషన్ సభ్యులు తెలియపరచడం జరిగింది.ఇంతకుముందు వసుధ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు సహాయం చేయటం అనేది లేకపోయినా కానీ, మోడెం వంశీ యొక్క ప్రతభ గురించి రామకృష్ణ రాజు మరియు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ



పసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజు దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ రోజు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి 30 వేల రూపాయలను హైదరాబాద్ వారి కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ చెక్కును అందించినందుకు గాను, ఎటపాక రామకృష్ణ రాజుని, వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజుని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## వైద్యం వికటించి యువకుడి మృతి



**లక్సెట్టిపేట్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
కొత్త కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బత్తుల మధుకర్ అనే యువకునికి ఆర్ఎంపి శ్రీనివాస్ చేసిన వైద్యం వికటించి మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు రాస్తారోకో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మృతునికి జ్వరం రావడంతో మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరమని నిర్ధారణ కావడంతో ఆర్ఎంపీ వద్ద ఇంజక్షన్ తీసుకోవడంతో అప్పటికప్పుడే కుప్పకూలిపోయాడు. వెంటనే బంధువులు మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా బ్రెయిన్ లో సమస్య ఉందని వైద్యులు తెలిపారు. అటు నుంచి సికింద్రాబాద్లోని ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే కోమాలోకి వెళ్ళిపోయాడడు. వైద్యులు ఐసీయూ లో ఉంచి చికిత్స నిర్వహించారు. మృతునిది సాధారణ రైతు కుటుంబం కావడంతో ఖర్చులు భరించలేక మంచిర్యాల్ లోని ఆసుపత్రిలో చికిత్స చేయించారు. వారం రోజులపాటు ప్రాణాలతో పోరాడి మంగళవారం నాడు మృతి చెందినాడు. దీనికి అంతటికి ఆర్.ఎం.పి శ్రీనివాస్ కారణమని బంధువులు ఆరోపిస్తూ రాస్తారోకో నిర్వహించారు.

## పందిపంపుల 12 శిరుసుల నాగులమ్మ జాతర విజయవంతం చేయండి

### పూజార్లు దామెర శ్రీవిద్య రమేష్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి రూరల్ మండలంలోని పందిపంపుల గ్రామంలో వెలిసిన 12 షిరుసుల నాగులమ్మ జాతర నవంబర్ 3,4,5 తేదీలలో జరుగుతుంది. జతర నిర్వహణ కమిటీ తేదిలు ప్రకటించింది. ఈ సందర్భంగా నాగులమ్మ పూజారులు దామెర శ్రీ విద్యా రమేష్ మాట్లాడుతూ నాగులమ్మ పందిపంపులో కొలువైనపటి నుండి ఇది 2వ జాతర అన్నారు. జాతర వచ్చేస్తున్నా భక్తులకు అని ఏర్పాట్లు చేయటం జరుగుతుంది. అదేవిధంగా భక్తుల అందరికీ మహ అన్న దానం కార్యక్రమం ఉంటుంది అదేవిధంగా .మొదటి రోజు పాల పొరుక . దామెర వారి ఇండ్లల్లో ఇలా వెల్పుగా ఉన్న అమ్మ వారి రెండో వరోజు నా నాగులమ్మ వారు గద్దెకి వచ్చి మొక్కులు అందుకుంటారు .3రోజు గ్రామ దేవతలకు ఎర్రెమ్మ, పోతూరాజు కి మేకల కొల్లతో మొక్కులు అప్పజెబ్బటం జరుగుతుందిఅన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎలుకటిసదానందం.వావిలాల రాజేందర్,సభ్యులు, దామెర నరేష్, దామెర సురేష్, దామెర శ్రీనివాస్, ఇటుకుల సమ్మక్క



,ఓదెల కేషోవులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి గ్రామ పంచాయతీ రికార్డుల విచారణ సజావుగా సాగేనా ?

- ➤ఈ నెల 30న విచారణ అధికారి పదవి విరమణ
- ➤పదవి విరమణ లోపుగా విచారణ పూర్తయ్యేనా ?
- ➤అక్రమాల పుట్ట బట్టబయలయ్యేనా ?

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల, మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ పంచాయతీ రికార్డుల ట్యాంపరింగ్ కు సంబంధించిన విచారణ నిర్ణీత కాలంలో ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రికార్డుల ట్యాంపరింగ్ కు సంబంధించి విచారణ అధికారిగా నియమితులైన జిల్లా పంచాయతీ అధికారి పండరినాథ్ ఈనెల 30వ తేదీన పదవి విరమణ చేయబోతున్నారు. ఆలోపుగా విచారణ పూర్తవుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పోలేపల్లి గ్రామపంచాయతీలో సుమారు 6 కోట్ల రూపాయల నిధుల వినియోగం వ్యవహారంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లుగా ఆరోపణలు వచ్చాయి. విచారణలో ఆ ఆరోపణలు కొంత వరకు వెలుగులోకి వచ్చినట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే విచారణ ఎంతవరకు నిష్పక్షపాతంగా జరుగుతుందనే అనుమానాలు గ్రామస్తుల్లో నెలకొన్నాయి. ఈ విషయం పై జడ్చర్ల



ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సీరియస్‌గా ఉండడం వల్ల విచారణ సాఫీగా సాగుతుందని భావించినా నిర్ణీత సమయంలో విచారణ పూర్తి కాకుంటే విచారణ మరో అధికారికి బదిలీ అయ్యే అవకాశంతో పాటు ఆ అధికారి సంబంధిత అంశంపై పట్టు సాధించి విచారణ పూర్తి చేసేందుకు తీవ్ర జాప్యం నెలకొనే అవకాశం ఉందని, అందువల్ల విచారణ పక్కదారి పట్టే అవకాశాలు కూడా లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అందువల్ల పండరీనాథ్ డి ఎల్ పి ఓ గా పదవీ విరమణ చేసే లోపల విచారణ పూర్తి చేయాలని, అక్రమాలకు పాల్పడిన వారికి తగిన శాస్తి జరగాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో గ్రామస్తులు అందరు కలిసి గ్రామపంచాయతీ ముంగట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపల్లి గ్రామంలో గల కేసీఆర్ కాలనీకి మండపల్లి గ్రామపంచాయతీ సిబ్బందిని కేసీఆర్ కాలనీ విధులకు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ విధులకు వెళ్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని అడ్డుకొని ధర్నా చేశారు అలాగే మండపల్లి గ్రామపంచాయతీ వచ్చే ఆదాయంతో కేసీఆర్ కాలనీ



కలపాలని ఎట్ల నిర్ణయిస్తారని వ్యతిరేకిస్తూ గ్రామస్తులందరూ మూకుమ్మడిగా గ్రామపంచాయతీ ముందర గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లకుండా ధర్నా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మండపల్లి గ్రామం ప్రజలందరూ పాల్గొని ధర్నా నిర్వహించారు.

## జీవో 25 ఉత్తర్వులను సవరించాలి

### మరిపెడ మండల ఉపాధ్యాయ జేఏసి.



**మరిపెడ, నేటిధాత్రి :**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 25 ఉత్తర్వులను వెంటనే సవరించాలని మరిపెడ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయ పోస్టులను నిర్ణయించడం సబబు కాదని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో గుణాత్మక విద్యను పెంపొందించడానికి మరియు ఒకటి నుండి ఐదు తరగతులకు 18 సబ్జెక్టులు బోధించడం కోసం ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి తప్ప కుదించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కీసర రమేష్ రెడ్డి,హేమ్లా, లింగాల మహేష్ గౌడ్,జనార్ధనచారి,మంగు హఫీజ్, కరుణాకర్,వెంకన్న,మంగిలాల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం మండలం కి చెందిన జయమ్మ కి ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా అక్షరాల నాలబై ఎనిమిది వేల రూపాయలు (48,000రూ,,లు) చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కులను



ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంబంధితలకు అందజేసారు. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, నర్రా రాము, భోగాల శ్రీనివాస్ రెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

**హన్వాడ, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం కారం తాండా గ్రామం లో కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కారం తండా గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు స్వభావ్ స్వచ్ఛత సహకార్ స్వచ్ఛత గురించి వివరించడం జరిగింది విద్యార్థుల యొక్క చిత్రపటాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వంశీకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ శోభ, ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సనాతన ధర్మంపై మాట్లాడితే సహించం

**విజయవాడ,నేటిధాత్రి:**

సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘాటుగా హెచ్చరించారు.తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి.. లేకుంటే మౌనంగా ఉండాలంటూ వైసీపీ నాయకులకు చురకలంటించారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరన్నారు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుందని, ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలని చెప్పారు. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైందని చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్.. విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలో మెట్లను శుభ్రం చేశారు. ఆ తర్వాత మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మెట్ల పూజ చేశారు. అనంతరం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈ దేశంలోని సగటు హిందువుకు వేరే మతం, వ్యక్తి మీద ద్వేషం ఉండదు. సనాతన ధర్మం పాటించే వ్యక్తులు ఇతర మతాలను గౌరవిస్తారు. వైసీపీ పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని చెబితే అపహాస్యం చేసేవారు. హైందవ ధర్మాన్ని కాపాడతామని సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి బాధ్యత తీసుకు న్నారు. అపవిత్రం జరిగిందంటే బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలి. నాపై విమర్శలు కాదు.. అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు మీ బాధ్యతేంటి?. లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. సాటి హిందువులు.. తోటి హిందువులను దూషించడం మంచి పద్ధతి కాదు. బాధ్యత తీసుకున్న వాళ్లనే నేను నిందిస్తున్నా. ఇప్పటికీ వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నిత అంశాలపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. తిరుమల లడ్డూపై ఆయన ఢిల్లీలో మాట్లాడారు. ఇలాంటి పరిస్థితుల్లో మౌనం దాటి పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైసీపీ నాయకులకు చెబుతున్నా.. సనాతన ధర్మం జోలికి రావద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి. లేకపోతే సంబంధం లేదని చెప్పండి. అంతేగాని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నా. పొన్నవోలు కూడా హిందువే.. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం. అపవిత్రం జరిగినప్పుడు మాట్లాడితే తప్పా?. అని ప్రశ్నించారు. నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా చెబుతున్నా.. మీరంటే మాకు గౌరవం ఉంది. సున్నిత అంశాలపై విషయం తెలుసుకుని మాట్లాడాలి. సెక్యులరిజం అంటే సనాతన ధర్మానికి విఘాతం కలిగినా నోరు మూసుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఇస్లాం, క్రిష్టియన్ మతాల్లో ఇలాగే జరిగితే ఊరుకుంటారా..వారిని నోరుమూయించగలారా అన్నది ఆలోచించాలన్నారు. ప్రకాశ్‌రాజ్‌తో పాటు అందరికీ చెబుతున్నా.. విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన



ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి. లేకుంటే మౌనంగా ఉండండి. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైంది. విచారణకు రావాలంటే సుబ్బారెడ్డికి రికార్డులు ఇవ్వాలట. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మాకు రికార్డులు ఇచ్చారా?. ధర్మారెడ్డి ఎక్కడో కనిపించట్లేదు. తిరుమలను ఇష్టారాజ్యంగా మార్చేశారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరు. ఈ నేల అన్ని మతాలను గౌరవించేది. ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలి' అని పవన్ కల్యాణ్ అన్నారు. సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదు. కనకదుర్గమ్మ రథం సింహాలు మాయమైతే వైసీపీ నేతలు అపహాస్యం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి మతం పుచ్చుకున్నారా లేదా నాకు తెలీదు. జగన్‌ను నేను ఎత్తి చూపడం లేదు... మీ సమయంలో జరిగిన అపచారంపై స్పందించాలని అన్నారు. సెక్యూలరిజం అన్ని వైపుల నుంచి రావాలన్నారు. సాటి హిందువు లు తోటి హిందువులను తిట్టడం ఆక్షేపణీయమన్నారు. మసీదులో చిన్న అపచారం జరిగితే ఇలాగే మాట్లాడతారా.. హిందువుల పట్ల ఎలా మాట్లాడతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యులరిజం టూవే.. ఒన్ వే కాదు.. ప్రకాష్ రాజ్ అంటే గౌరవం ఉంది.. కానీ ఆయన సరిగా మాట్లాడాలి. సనాతన ధర్మంపై దాడి జరిగినప్పుడు మాట్లాడకూడదా. మేం చాలా బాధపడ్డాం.. మీకు ఇది ఇదంతా హాస్యం కావచ్చు. మాకు ఇదంతా చాలా బాధను కలిగించింది. ఇష్టానికి సనాతన ధర్మం పై మాట్లాడుతున్నారు. మీరు సరస్వతీ దేవి, దుర్గాదేవిలపై జోకులు వేస్తారా. సనాతనధర్మ రక్షణ అనేది గుడికెళ్ళే ప్రతీ హిందువు బాధ్యత కాదా. పొన్నవోలు మదమెక్కి మాట్లాడుతున్నారు. నా మీద కోర్టులో కేసులేసుకోండి.. సనాతన ధర్మం గురించి మాట్లాడితే రోడ్లమీదకు లాగుతాం' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ధర్మారెడ్డి హిందువా.. బిడ్డ చనిపోయిన పదకొండు రోజుల్లోపు గుడికి వచ్చేస్తారా. ఇస్లాం, ముస్లింలకు జరిగితే ఇలాగే ఉంటారా. సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తే.. చనిపోవడానికి సిద్ధం నేను. మీ ప్రభుత్వాన్ని పడకొట్టిన మేము.. ఏమీ చేయలేం అనుకుంటున్నారా. మీ మౌనంతో తరాలు నాశనం అయిపోతాయి.. భారతదేశపు సినిమా అభిమానులు అందరూ హిందువులు కాదా. ఇస్లాం మీద గొంతెత్తితే రోడ్లమీదకు వచ్చి కొడతారని మీకు భయం. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా సైలెంట్‌గా ఉండాలి... మాట్లాడితే చాలా మంచిగా మాట్లాడాలి. నిన్న సినిమా ఫంక్షన్ లో లడ్డు గురించి మాట్లాడారు అంటూ పవన్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.

# మహిళలకు అండగా నిలవండి

**న్యూయార్క్,నేటిధాత్రి:**

నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు.రెండోసారి ఐరాస సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే.. ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐరాస సదస్సులో తొలిసారి ఈ విషయం గురించి ప్రస్తావించానని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలుచేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె.. ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని కోరారు. తన పోరాటం వెనక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఇదిలాఉంటే.. స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెలా తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు

# హైకోర్టులో చుక్కెదురు

**బెంగుళూరు,నేటిధాత్రి:**

కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు.. హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను విచారించాలని గవర్నర్ థావర్ చాంద్ గెహ్లాట్ చేసిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పును ఇచ్చింది. గవర్నర్ గెహ్లాట్ వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని, ఆయన పూర్తిగా మెదడు పెట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. అందుకే సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని హైకోర్టు తెలిపింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలలో సుమారు 14 సైట్లను అక్రమ రీతిలో సీఎం సిద్ధరామయ్య భార్యకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో సీఎం సిద్దును విచారించాలని గవర్న్ గెహ్లాట్ ఆదేశాలు ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 218 ప్రకారం.. సీఎంను విచారించే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తన ఆదేశాల్లో తెలిపారు. సిద్ధరామయ్య తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, ప్రొఫసర్ రవివర్మ కుమార్ వాదించారు. ఇక గవర్నర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ షెట్టి తమ వాదనలు వినిపించారు.

# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా.. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్

కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# అమృత్ టెండర్లపై వదిలిపెట్టేది లేదు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే భారీగా ముడుపులు వచ్చే కార్యక్రమాలపైన దృష్టి పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. అమృత్ టెండర్లపై మరోమారు కేటీఆర్ విమర్శలు చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మౌలిక వసతుల ప్రాజెక్టుల టెండర్ల పేరుతో కుట్రకు తెర లేపారని ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చిన ఒకటి రెండు నెలల్లోనే తాను గతంలో బాధ్యతలు నిర్వహించిన మున్సిపల్ శాఖలో సీఎం రేవంత్ వివిధ పనులకు టెండర్లు పిలిచారని అన్నారు. 26 పురపాలక పట్టణాల్లో తాగునీటి ప్రాజెక్టులు సీవరేజ్ పనులకు సుమారు 9000 కోట్ల రూపాయల టెండర్లు పిలిచారని తెలిపారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీన టెండర్ల గడువు పక్రియ పూర్తయిందని కేటీఆర్ పేర్కొన్నారు.ఈ టెండర్లలో సీఎం రేవంత్‌కు సంబంధించిన కంపెనీలను దొడ్డి దారిన ప్రవేశపెట్టి పనులు అప్పగించారు. అందుకే ఈ మొత్తం వ్యవహారం తాలూకు సమాచారాన్ని ప్రభుత్వం ఏ వెబ్‌సైట్లోనూ ఉంచలేదు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు పనుల టెండరింగ్ పక్రియ పూర్తి అయిన ఇప్పటిదాకా ప్రభుత్వం నుంచి ఒక్క పత్రిక ప్రకటన కూడా రాలేదు. ఏయే ప్రాంతాల్లో పనులను పిలిచారు. ఎక్కడ ఏ ఏ కంపెనీలకు టెండర్లు దక్కాయి. టెండర్ పనుల విలువ వంటి ఏ సమాచారాన్ని కూడా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంచలేదు. అయితే టెండర్లు దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ లిస్టెడ్ కంపెనీ కావడంతో... వారికి దక్కిన టెండర్ల తాలూకు సమాచారాన్ని సెబీకి ఇవ్వాల్సి వచ్చింది. దీంతో ఈ టెండర్ల స్కామ్ బయటకు వచ్చింది. ఈ కంపెనీ సెబీకి ఇచ్చిన సమాచారం ప్రకారం రూ.1137 కోట్ల టెండర్లను సంస్థ దక్కించుకుంది అని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ టెండర్లలో 80శాతం పనులను మరో రెండు కంపెనీలకు జాయింట్ వెంచర్ రూపంలో ఇస్తున్నట్లు తెలిపింది. ఈ రెండు కంపెనీల్లో ఒక కంపెనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయానా బావమరిది సూదిని సృజన్ రెడ్డి సంస్థ అయిన శోధా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఈ కంపెనీకి ఈ జాయింట్ వెంచర్‌లో భాగస్వామ్యం ఉంది. ఈ కంపెనీకి ఎలాంటి అర్హతలు లేకపోవడంతో నేరుగా టెండర్లలో పాల్గొనలేదు. ఈ ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీపైన ఒత్తిడి తీసుకువచ్చి టెండర్లు వేయించి అందులో 80? పనులను ముఖ్యమంత్రి బావమరిది ఆయన బినామీ కంపెనీలకు అప్పచెప్పారు. ఈ శోధా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఆర్థిక సామర్థ్యం కూడా లేదు. ఈ కంపెనీ రెవెన్యూ ఏడాదికి కేవలం రూ.71 కోట్లు మాత్రమే, రూ. 2 కోట్లు మాత్రమే లాభం కలిగిన ఈ కంపెనీ ఇన్ని వందల కోట్ల రూపాయల ప్రాజెక్టు ను ఎలా పూర్తి చేస్తుంది. ప్రభుత్వం నిర్ణయించిన అర్హతలు లేకపోవడంతో నేరుగా టెండర్లలో పాల్గొనని ఈ కంపెనీ దొడ్డిదారిన అవే పనులను చేపట్టడం సరైనది కాదని కేటీఆర్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన కుటుంబ సభ్యులకు వందల కోట్ల రూపాయల టెండర్‌ను కట్టబెట్టడం ముమ్మాటికి ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం. దీంతోపాటు తమ కుటుంబ సభ్యులకు అనుచితమైన ఆర్థికలబ్దిని కలిగించేందుకు తమ పదవిని అడ్డు పెట్టుకోవడం అనేది ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద కూడా నేరం. అని పేర్కొన్నారు. మేము కచ్చితంగా ముఖ్యమంత్రి వ్యవహారాలను అమృత్ టెండర్ల స్కాంను సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం. అయితే సుమారు తొమ్మిది వేల కోట్ల రూపాయల ఈ అమృత్ టెండర్ల విషయంలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన బినామీ కంపెనీలతో చాలా కంపెనీలు సబ్ కాంట్రాక్టులు తీసుకున్నాయి. ఇది కేవలం అందుబాటులోకి వచ్చిన సమాచారం మాత్రమే. ఈ వ్యవహారంలో జరిగిన వందల కోట్ల అవినీతి తాలూకు ఒక్క ఉదాహరణ మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ టెండర్ల తాలూకు మొత్తం వివరాలను బయటపెట్టి ఆ టెండర్లను రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

- సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక
- క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ

**హైదరాబాద్,నేటిధాత్రి:**

హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొ నేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు.

కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్ఆర్ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

# ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్.నేటిధాత్రి:**

ఓటుకు నోటు ఈడీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసు విచారణకు హాజరు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ రోజు జరిగిన విచారణకు మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహ, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ హాజరు కాలేదు. ఈడీ కేసు విచారణలో నిందితులు హాజరు కాకపోవడంపై నాంపల్లి ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ రోజు విచారణకు మినహాయింపు ఇచ్చేందుకు అంగీకరించింది. తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. ఆ రోజు సీఎం రేవంత్ సహా నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది.



### ఇదీ నేపథ్యం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూశారని ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. తర్వాత బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. ఏసీబీ అధికారులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసే సమయంలో ఆయన వద్ద ఉన్న బ్యాగులో రూ.50 లక్షల నగదు ఉంది. ఆ నగదు అక్రమంగా చలామణి జరిగిందని ఏసీబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి రిఫర్ చేసింది. ఓటుకు నోటు కేసులో ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు.

### ఈడీ విచారణ

ఓటుకు నోటు కేసులో ఏసీబీ విచారణతోపాటు ఈడీ విచారణ కూడా జరుగుతోంది. ఏసీబీ కేసును ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ కేసును విచారించిన సర్వోన్నత న్యాయస్థానం మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి సీఎం అయినందున కేసు దర్యాప్తు విషయంలో జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి స్పష్టం చేసింది. ఓటుకు నోటు కేసులో జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఏసీబీ కేసు, ఈడీ కేసులో విచారణకు హాజరవుతున్నారు. మిగతా నిందితులు గైర్హాజరు అవుతున్నారు. విచారణ మినహాయింపు కోరుతూ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈడీ కేసులో నాంపల్లి కోర్టు తాజా ఆదేశాలతో అక్టోబర్ 16వ తేదీన ఏం జరగనుందనే ఉత్కంఠ నెలకొంది.

# పలు కార్పోరేషన్ల పదవులు భర్తీ

**అమరావతి,నేటిధాత్రి:**

ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, సభ్యులను నియమించింది. ఈ నియమకాల్లో తెదేపాతో పాటు భాజపా, జనసేన నేతలకు ప్రాధాన్యం కల్పించారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా తెదేపా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను ప్రభుత్వం నియమించింది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్, శాప్ ఛైర్మన్‌గా రవినాయుడును ఎంపిక చేసింది. మొత్తం 99 మందితో జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేశారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి. ఓ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌కు ఛైర్మన్ పదవి వరించింది. కార్పొరేషన్- ఛైర్మన్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. వక్ఫ్‌బోర్డు- అబ్దుల్ అజీజ్ (తెదేపా), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)- అనిమిని రవి నాయుడు(తెదేపా), గృహనిర్మాణ సంస్థ- బత్తుల తాతయ్యబాబు(తెదేపా),ఏపీ ట్రైకార్- బొరగం శ్రీనివాసులు (తెదేపా), ఏపీ మారిటైం బోర్డు- దామచర్ల సత్య (తెదేపా), సీడాప్- దీపక్‌రెడ్డి (తెదేపా),



20 సూత్రాల అమలు కమిటీ- లంకా దినకర్ (భాజపా),మార్క్‌ఫెడ్- కర్రోతు బంగార్రాజు (తెదేపా),సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్- మన్నె సుబ్బారెడ్డి (తెదేపా), ఏపీఐఐసీ- మంతెన రామరాజు (తెదేపా)పద్మశాలి కార్పొరేషన్- నందం అబద్ధయ్య (తెదేపా), ఏపీటీడీసీ- నూకసాని బాలాజీ (తెదేపా), ఏపీఎస్ ఆర్టీసీ- కొనకళ్ల నారాయణ, వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం (తెదేపా),పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్పొరేషన్- పీలా గోవింద సత్యనారాయణ (తెదేపా),లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్- పిల్లి మాణిక్యాల రావు (తెదేపా), వినియోగ దారుల రక్షణ కౌన్సిల్- పీతల సుజాత (తెదేపా), ఎంఎస్ఎంఈ- తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన), పౌరసరఫరాల కార్పొరేషన్- తోట మెహర్ సీతారామ సుధీర్ (జనసేన), ఏపీటీపీసీ- వజ్జ బాబూరావు (తెదేపా),ఏపీ టిడ్కో- వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన)లను నియమించారు.

# ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయండి

## కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డిమాండ్

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**

ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ ట్రిపుల్ ఆర్ బాధితులు హరీశ్‌రావును కలిసి తమ బాధలను విన్నవించారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దౌర్భాగ్యమని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తీరు ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినంక బోడి మల్లన్న చందంగా ఉందని ధ్వజమెత్తారు. ట్రిపుల్ ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణలోకి తీసుకొని జంక్షన్ ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్‌రావు తెలిపారు.

### పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నారు..

చౌటుప్పల్ మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నదనీ, బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నారని పేర్కొన్నారు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికి గాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. దక్షిణ భాగాన ట్రిపుల్ ఆర్ కోసం ఎలాగైతే 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకుంటున్నారో, ఉత్తర బాగానే ఉన్న చౌటుప్పల్ వైపు 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం..

కోమటిరెడ్డి ఎంపీగా ఉన్నపుడు బాధితులతో కలిసి ట్రిపుల్ ఆర్ మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. ఇదెక్కడి న్యాయం. ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాటనా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

### ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా?

నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చారు. నాడు ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు అన్నారు.. నేడు మాట మార్చారు. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా? మీ మాటలు ప్రజలు నమ్మడం లేదని, ప్రియాంక గాంధీ చేత హామీలు చెప్పించి, మాట తప్పారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ట్రిపుల్ ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రియాంక గాంధీ గారు మీరైనా ఇచ్చిన మాట మీద నిలబడతారా?

మా మీద విమర్శలు చేయడం ఆపి ఎన్నికల్లో మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. ఇప్పటికైనా కళ్లు తెరిచి హామీ అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదు. బాధితులు, రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాం. ఎన్నికల ప్రచార సభల్లో మీరు ఇచ్చిన హామీలను మరోసారి మీకు గుర్తు చేస్తున్నాను. ప్రియాంక గాంధీ చొరవ తీసుకొని బాధితుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆదేశించాలని కోరుతున్నాం. ప్రియాంక గాంధీ గారు మీరైనా ఇచ్చిన మాట మీద నిలబడతారా? లేదా కాంగ్రెస్ నైజమే ఇంత అని మాట తప్పుతారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్,నేటిధాత్రి:**

నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. మియాపూర్, కొండాపూర్, మాదాపూర్, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఉప్పల్, తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలుల తాకిడికి వివిధ ప్రాంతాల్లో విరిగిపడిన చెట్లను డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగిస్తున్నారు. రోడ్లపై వర్షం నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఐటీ కారిడార్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. అత్యవసర సేవల కోసం 040-21111111, 9000113667 సంప్రదించాలని తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. సుచిత్ర, గుండ్లపోచంపల్లి, బహదూర్‌పల్లి, సూరారం, కొంపల్లి, చింతల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, డబిల్‌పూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే వర్షం కురుస్తోంది. కరీంనగర్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో కాసేపట్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం గంటకు 40 నుంచి 50 కి.మీ, గురువారం 30 నుంచి 40 కి.మీ వేగంతో అక్కడక్కడ గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర- దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది.

# శాతవాహన యూనివర్సిటీకి వీసీ ని వెంటనే నియమించాలి

➤పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి : మచ్చ రమేష్



**కరీంనగర్, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లాలో ఉన్న శాతవాహన యూనివర్సిటీకి వీసీని వెంటనే నియమించాలని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీల నియామకం చేయడంలో ప్రభుత్వ ఆలస్యం ఎందుకని, వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీలో రోజు రోజుకు విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నయని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ సమస్యలు నిలయంగా మారిందని గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి, నిర్వీర్యానికి గురైందని తెలంగాణలో మే 21న యూనివర్సిటీ వీసీల పదవి కాలం పూర్తయితే పదిహేను రోజుల్లో సెర్చ్ కమిటీ సమావేశాల ద్వారా వీసీల నియామకం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలలు కావస్తున్న ఇంకా వీసీల నియామకం చేపట్టకపోవడం అంటే ఉన్నత విద్యారంగా అభివృద్ధి వెనక్కి తీసుకెళ్లడమేనని సీఎం రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్న ఎందుకు విద్యాశాఖలో ఇంత నిర్లక్ష్యం జరుగుతుందని ఒక్కో యూనివర్సిటీ వీసీ కోసం దరఖాస్తు చేసుకున్నారని అందులో ఒక్కరిని వీసీగా సెర్చ్ కమిటీ సమావేశం ద్వారా నియామకం చేయడానికి ఎందుకింత నిర్లక్ష్యమని, శాతవాహన యూనివర్సిటీ గత ప్రభుత్వంలో చాలా వెనుకబడిందని, బడ్జెట్ విషయంలో, కొత్త రెగ్యులర్ కోర్సుల విషయంలో,ఖాళీగా ఉన్న పోస్టుల మంజూరు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖపై సమీక్ష చేసి విద్యారంగంలోని అన్ని విభాగాల్లో అన్ని విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేద విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని పలు బడ్జెట్ కళాశాల యాజమాన్యాలు సైతం సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నాయని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీల నియామకాలను త్వరగా నియమించాలని మచ్చ రమేష్ డిమాండ్ చేశారు.

# ఎస్టీటీయు సభ్యత నమోదు



**నిజాంపేట, నేటిధాత్రి :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎస్టీ టీ యు సంఘం ఏర్పాటు కావడం జరిందని జిల్లా నాయకులు అశోక్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెకండరీ టీచర్స్ కోసం అహర్నిశలు శ్రమించడం జరుగుతుందన్నారు. తరగతి ఒక ఉపాధ్యాయున్ని ప్రభుత్వం నియమించలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, దశరతం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్ల శ్రమదానం



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మంగళవారం పెద్ద ఎత్తున శ్రమదానం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ డే ను పురస్కరించుకొని వాలంటీర్లు కళాశాల చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో ముందుండాలని చెప్పారు. ఎన్ఎస్ఎస్ డే ను పురస్కరించుకొని కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్ఎస్ఎస్ ఆవశ్యకతను, విద్యార్థులకు వివరించడం జరిగిందని చెప్పారు. పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. పచ్చదనం పరిశుభ్రత పై వాలంటీర్లు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలగౌడ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు



**భద్రాచలం, నేటిధాత్రి :** స్థానికంగా ప్రజా సమస్యలు గుర్తించి ప్రజా పోరాటాలు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. ఎమ్మెల్యే కాలనీ సిపిఎం శాఖ 8వ మహాసభ కుంజ మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలు ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, రోజురోజుకీ పేదరికంలోకి నెట్టబడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు కనీసం కనీస సౌకర్యాలు కూడా అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో భద్రాచలం కు అనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, ఎమ్మెల్యే కాలనీలో అంగనవాడి సెంటర్ కు పక్కాభవనం మంజూరు చేసి నిర్మించాలని, డ్రైన్లు సిసి రోడ్లు వేయాలని, కరెంటు పోసి కొత్తవి ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగింది. మహాసభకు ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు, డి సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, ముంద్రు ఝాన్సీ, కనక శ్రీ, హైమావతి, సత్యవతి, రుక్మిణి, దేవి, మంగమ్మ, రామిరెడ్డి, గొడ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే మేనేజర్‌ను వినతి పత్రం అందజేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ ముమెంట్ సభ్యులు



**మంచిర్యాల, నేటిధాత్రి :** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభమైన సికింద్రాబాద్ నుండి నాగపూర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలని సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రేగుంట ప్రవీణ్ కుమార్ వెంకటేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజ్యాధికారం వైపు ముందుకెళ్తారని ధీమా

➤తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకం బహుజన రాజ్యాధికారానికి నాంది

➤తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జక్కి శ్రీకాంత్



**హైదరాబాద్, నేటిధాత్రి:** హైదరాబాదులోని గాంధీభవన్‌లో మంగళవారం రోజున టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్.
నేడు మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన 1873 సెప్టెంబర్ 24 లో "సత్య శోధక్ సమాజ్ ( రీవవసవతీం శీట్నతీబ్ష్ట రీశీషఱవ్వ)" సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నియామకంతో ఎస్సీ ఎస్టీ బీసీలు రాజ్యాధికారం వైపు ముందుకెళ్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకం బహుజన రాజ్యాధికారానికి నాంది పలకడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే ఎస్సీ ఎస్టీ బీసీల రాజ్యాధికారం సాధ్యమని అన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సైలే కీలకం : ఎస్పీ



**భూపాలపల్లి, నేటిధాత్రి :** మంగళవారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలకు శిక్షణలో భాగంగా 11 పోలీస్ స్టేషన్లలో పని చేసేందుకు ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ లో ఉన్న ఎస్సైలు విధి నిర్వహణలో ప్రత్యేకత చాటుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలని ఎస్పీ కిరణ్ ఖరే దిశా నిర్దేశం చేశారు. ఎస్సైలుగా బాధ్యతలు నిర్వహించడం కత్తిమీద సాములాంటిదని అన్నారు. శిక్షణలో చివరి ఘట్టంలో మండల స్థాయి ప్రజల మదిలో తమదైన ముద్ర వేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా భద్రత, నేరాలు, దొంగతనాలు అరికట్టడం, సైబర్ నేరాల నియంత్రణ పోలీసుల లక్ష్యమని, జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన పైన దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు. ప్రజలు బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్సైలకు ఎస్పీ సూచించారు. ఉద్యోగంలో ఎన్నో కఠిన పరిస్థితులు, సవాళ్లు ఉంటాయని వాటన్నింటిని సమర్థంగా ఎదుర్కోవాలని, నిజాయతీగా, అంకితభావంతో సేవలు అందించాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సైలు పాల్గొన్నారు.

# అన్ని వేళలలో నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, నేటిధాత్రి :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఆపదలో అండగా ఉంటూ చేయూత నందిస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిఅన్నారు. జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో జమ్మికుంట మండలంలో జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి, జమ్మికుంట పట్టణం, మడిపల్లి, శాయంపేట, నాగంపేట, తనుగుల, పాపక్కపల్లి, వావిలాల, నగురం, విలాసాగర్, బిజ్జిగిరి షరీఫ్, కోరపల్లి గ్రామాల్లో చెక్కులు పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా, బీఆర్ఎస్ పార్టీతో కలిసి పోరాటానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. జమ్మికుంట అర్బన్, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. జమ్మికుంట టౌన్‌లో 43 చెక్కులు మొత్తం 12,26,500/- రూపాయల చెక్కులను, జమ్మికుంట రూరల్లో 45 చెక్కులు మొత్తం 10,75,000/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు ఆర్థిక భరోసా ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యశ్రీ పథకం కింద అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికీ మెరుగైన సేవలు అందించేలా నేను పని చేస్తా అని పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డి వర్షంలోనూ చెక్కులు పంపిణీ చేస్తూ ప్రజల నుండి విశేష అభినందనలుఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేసే సంఘ సభ్యులపై చర్యలు తీసుకోండి

➤పద్మశాలి సంఘం సభ్యుడు రాపల్లి శ్రీధర్...

➤కుల బహిష్కరణ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు..



**వేములవాడ, నేటిధాత్రి :** కుల సంఘ బహిష్కరణ పేరుతో బెదిరిస్తూ తన సభ్యత్వాన్ని తొలగిస్తామంటూ మానసికంగా కృంగిపోయేలా చేస్తున్న పద్మశాలి సంఘ అధ్యక్షులు అవధూత రజినీకాంత్ ప్రధాన కార్యదర్శి అంబాటి గంటాద్రి కోశాధికారి కోడం గణేష్ మరియు అతనికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పద్మశాలి సంఘం సభ్యుడు రాపల్లి శ్రీధర్ అన్నారు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కుల సంఘం నుండి బహిష్కరిస్తామంటూ బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి పద్మశాలి సంఘ సభ్యుడిగా ఉంటూ సంఘంలో అనేక పదవులు పొంది సంఘ అభివృద్ధికి కృషి చేస్తుంటే తన పై తప్పుడు ఆరోపణలు చేస్తూ నకిలీ లెటర్ ప్యాడ్లపై కుల బహిష్కరణ పేరుతో తనను సభ్యత్వం నుండి తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ తనను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు ప్రస్తుతం సంఘం అధ్యక్షుడిగా ఉన్న అవధూత రజినీకాంత్ పదవి కాలం 05/09/2024 తో ముగిసినప్పటికీ నాపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తూ నన్ను మరియు నా కుటుంబ సభ్యులను మానసికంగా వేదనలకు గురి చేయిస్తున్నారని అన్నారు గతంలో నేను అతనిపై సంఘం అధ్యక్షుడిగా పోటీ చేసిన సమయంలో నన్ను బెదిరింపులకు గురి చేసి పోటీ నుండి తప్పించారని మళ్లీ సంఘం ఎన్నికలు వస్తున్న తరుణంలో నాపై ఇలా తప్పుడు ఆరోపణలతో సంఘం సభ్యత్వాన్ని తొలగిస్తూ కుల బహిష్కరణ చేస్తున్నారని అన్నారు నాపై తప్పుడు ఆరోపణలు చేసి కుల బహిష్కరణ చేసే పలువురు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బస్ లేక విద్యార్థుల తిప్పలు



**నేటిధాత్రి, కథలాపూర్ :** గంభీర్ పూర్ గ్రామం నుండి మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు బస్సు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు గంభీర్ పూర్ గ్రామం నుండి మోడల్ స్కూల్ కి వస్తూ ఉంటారు ఎమ్మెల్యే చొరవతో ఉదయం సాయంత్రం విద్యార్థుల కోసం స్పెషల్ బస్సు కొన్ని రోజులు నడిపిన ఇప్పుడు గత పది రోజులుగా నడపడం లేదు దీంతో విద్యార్థులు ఎదుర్కొంటున్నారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సాయంత్రం బస్సులో రద్దు ఎక్కువ ఉండడం వల్ల బస్సు కొన్ని సందర్భాల్లో ఆపడం లేదని దీనివల్ల విద్యార్థులు ఇంటికి వెళ్లడం చీకటి పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

➤ములుగు పోలీస్ వారి ఆధ్వర్యంలో జిల్లా యువతకు వాలీబాల్ పోటీలు

➤ జిల్లా ఎస్పీ డా శబరీష్ ఐపిఎస్



**ములుగు జిల్లా, నేటిధాత్రి :** ములుగు జిల్లా జాకారం నందు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల అనుసారం.. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగంగా..ములుగు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో యువతకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ పోటీలకు ప్రతి మండలం నుండి గెలుపొందిన టీంలను తీసుకోవడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ



ప్రాంతాలలో గల యువత యొక్క నైపుణ్యం ప్రపంచానికి తెలియాల్సి ఉందని ఆటలను ఉల్లాసానికే కాకుండా భవిష్యత్తుగా కూడా తీసుకోవాలని జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో అవకాశాలు కూడా కల్పించడం జరిగినదని తెలియ చేసారు ములుగు జిల్లా యువతని పోలీస్ శాఖ తరఫున కోరేది ఒకే విషయమని మీ మీ గ్రామాలలో గంజాయిని అమ్మేవారు లేదా సేవించేవారు, ప్రభుత్వ స్థలాల్లో లేదా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని స్థానిక ఎస్సై సీఐ అధికారులకు అందజేయాలని పోటీలో ఒక జట్టు గెలవాలంటే ఆ జెట్టులోని సభ్యులందరూ కలిసికట్టుగా ఏలా పోరాడుతారో ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే యువత ప్రజలు మరియు పోలీస్ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడుతేనే విజయం సాధించగలు గుతామని డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను నాశనం చేస్తుందని దేశానికే వెన్నెముక అయిన యువతను కబలిస్తున్న ఈ డ్రగ్స్ ను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు డ్రగ్స్ అమ్మే వారి పైన అత్యంత కఠినంగా వ్యవహరించబడుతుందని" తెలియక డ్రగ్స్ సేవించే వారు ఉంటే వారిని పునరావాస కేంద్రాలకు తర లించి వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుందని మీ పరిసరాలలో డ్రగ్స్ అమ్మేవారు సేవించేవారి వివరాలు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి తెలుపగలరని మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ప్రభుత్వం తరఫున నగదు రివార్డును అందజేస్తామని ఎస్పీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓఎస్డి ములుగు మహేష్ బిగితే ఐపీఎస్ అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం ములుగు డిఎస్పి రవీందర్ డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రాములు సీఐ ములుగు సిఐ పస్రా సిఐ వెంకటాపురం జిల్లాలోని పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

# జయహెూ.. నిత్య జనగణమన

.. జనగణమన పరిశీలనకు వచ్చిన కర్ణాటక వాసులు



**జమ్మికుంట, నేటిధాత్రి :** జమ్మికుంట పట్టణంలో 2017 ఆగస్టు 15వ తేదీన అప్పటి సీఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్య జనగణమన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా అమలులోకి తీసుకొని వచ్చారు. భారతదేశంలో హర్యానాలోని ఈస్సార్ తర్వాత తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటలో ప్రారంభమైంది. జమ్మికుంట పట్టణంలోని ప్రధాన కూడల వద్ద మైకులను ఏర్పాటు చేయడంతో పాటు ఉదయం ఎనిమిది గంటలకు ప్రతినిత్యం జనగణమన ప్రారంభమవు తుంది. జయహెూ నిత్య జనగణమన అంటూ పట్టణ ప్రజలతో పాటు వివిధ పనుల మీద వచ్చే ప్రజలు సైతం జనగణమన వచ్చే సమయానికి నిలబడి రెండు నిమిషాల పాటు జెండా వందనం చేయడం జరుగుతుంది. జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న నిత్య జనగణమనను పరిశీలించేందుకు కర్ణాటకలోని బీదర్ కు చెందిన జైహింద్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో హర్యానా తర్వాత జమ్మికుంట పట్టణంలోనే నిత్య జనగణమన పాడడం జరుగుతుందని ఇక్కడి ప్రజలందరూ జనగణమన వస్తున్న సమయంలో ఉన్నచోటనే నిలబడి సెల్యూట్ చేయడం జరుగుతుందని, ఇక్కడి ప్రజల దేశభక్తికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ రాష్ట్రంలో సైతం ఇదే తరహాలో నిత్య జనగణమన కొనసాగించేందుకు పరిశీలనకు వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఉప్పిన్, రామకృష్ణ మునిగల్ ,అరవింద్ కులకర్ణి, నిజ లింగప్ప తాగరే, గంగప్ప సావలే, రతన్ కమల్ తో పాటు జమ్మికుంట సీఐ రవి పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మండల బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై ఆదివారం రాత్రి కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకుంటూ, మహిళ ఎమ్మెల్యే అని చూడకుండా గుండాయిజం చేస్తే ప్రజాపాలన.. లేక రౌడీయిజం పాలననా అది కాంగ్రెస్ కార్యకర్తలకే గుర్తుండాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.

# భారీగా బీజేపీలో సభ్యత్వాలు



**నేటిధాత్రి, కథలాపూర్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి పార్టీ సభ్యత్వాలు చేయించాలని బీజేపీ వేములవాడ నియోజవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. మంగళవారం రోజున గంభీర్ పూర్,తాండ్రియాల,పోతారం గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మండలంలో పదివేల మందితో సభ్యత్వాలు చేయించాలని నాయకులను కోరారు. కథలాపూర్ మండలం ఎక్కువ సభ్యత్వాలు చేసేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో కంటే సత్యనారాయణ, కొడిపెల్లి గోపాల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, గాంధారి శ్రీనివాస్, మారుతి,ప్రతాప్,మహేష్, అంజయ్య, నరేష్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ వివాదంపై రాస్తారోకో




**నర్సంపేట, నేటిధాత్రి :** తిరుపతి లడ్డూ కల్తి వివాదంపై వరంగల్ రోడ్ గురిజాల క్రాస్ వద్ద హనుమాన్,అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. హిందువుల మనోభావాలు మరింత దెబ్బతినే ప్రమాదముందని, త్వరగా ఈ వివాదానికి ముగింపు పలకాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా జంతు సంబంధ ఉత్పత్తులతో తయారైన లడ్డు ప్రసాదం భక్తులను మోసం చేసిన వారిని పై కఠినంగా శిక్షించాలని అయ్యప్ప,హనుమాన్ సేవా సమితీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్రి యాదగిరి,కొత్త కొమ్మలు,కొక్కు జంపయ్య,రవి పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో సమావేశం



**హైదరాబాద్, నేటిధాత్రి:**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు,కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు,పలు సూచనలు చేశారుఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్,శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి,కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్,ఆలకుంట హరి,వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## బేంచ్ ప్రెస్ జాతీయ పోటీలకు ఖమ్మం వెయిట్ లిఫ్టర్స్ ఎంపిక

**హైదరాబాద్, నేటిధాత్రి:**
గోవాలో అక్టోబర్ 14 నుంచి 18వతేదీ వరకు జరిగే జాతీయ బేంచ్ ప్రెస్ పోటీలకు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వెయిట్ లిఫ్టర్స్ రాపర్తి రాజా, బోయిన కార్తీక్ లు ఎంపికయ్యారు మేడ్చెల్ లో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బేంచ్ ప్రెస్ పోటీలలో ఆ యా విభాగాలలో వీరిద్దరు ప్రథమ బహుమతులు గెల్చుకున్నారు రాపర్తి రాజా 93కిలోల (మాస్టర్స్) విభాగంలో, బోయిన కార్తీక్ 105కిలోల (సీనియర్స్)విభాగంలో ప్రథమ బహుమతులు అందుకున్నారు ఈ సందర్భంగా తమ అభిమాన నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మంగళవారం



మర్యాదపూర్వకంగా కలిశారు వెయిట్ లిఫ్టర్స్ గా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రాజా, కార్తీక్ లను ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక అభినందనలు తెలిపి శాలువాలతో సత్కరించారు,ఈ రంగంలో ఇంకా గొప్పగా రాణించాలంటూ, ఇందుకుగాను తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ లభిస్తాయని ఆశీర్వదించారు

## సింగరేణి డిస్మిస్ కార్మికులను 1 టైం సెటిల్మెంట్ చేయాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లిలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ 2019-2022 డిస్మిస్ కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ తో 180 మందికి ఉద్యోగం కల్పిస్తాం యజమాన్యం ఒప్పుకున్నది అని 2023 ఆగస్టు 13 ప్రెస్ మీట్ లో ప్రకటించిన టిబిజికేఎస్ యూనియన్ అధ్యక్షులు వెంకట్రావు రాజిరెడ్డి అందరికీ ఉద్యోగం వస్తుంది యజమాన్యాన్ని ఒప్పించాం అని చెప్పి చివరికి 200 మాస్టర్స్ తో కండిషన్స్ తో సర్కులర్ 2023 అక్టోబర్ 3 తీసుకొచ్చారు ఈ సర్కులర్ కేవలం 14 మందికే న్యాయం జరిగింది మిగతా 35 మంది కార్మికులకు అన్యాయం జరిగింది ఉద్యోగం రాని వారికి మరొక సర్కులర్ తీసుకొస్తామని చెప్పారు ఎలక్షన్ ప్రచారాల భాగంగా రేవంత్ రెడ్డి భూపాలపల్లికి వచ్చి కేటీకే 1ఇంక్లైన్లో గేట్ మీటింగ్లో డిస్మిస్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరికి న్యాయం చేస్తామని




హామీ ఇవ్వడం జరిగింది అధికారం వచ్చాక 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకు మాకోసం ఎవరు మాట్లాడటం లేదు సింగరేణిలో గెలిచిన సంఘాలు నోరు విప్పడం లేదు కలిసిన ప్రతిసారి మాకు గుర్తింపు పత్రం రాలేదు వచ్చాక స్ట్రక్చర్ సమావేశంలో మీ సమస్యను పెడతామని చెప్పడం జరిగింది గుర్తింపు పత్రం వచ్చి పది రోజులు గడుస్తున్నది తెలిసిన సంఘాలు ఇంతవరకు ఏం సమాధానం ఇవ్వడం లేదు ఎప్పటికైనా యజమానితో మాట్లాడు మా సమస్యకు ఒక పరిష్కారం చూపించగలరని వన్ టైం స్టేట్మెంట్తో అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాం ఇట్లు డిస్మిస్ కార్మికులు ఆరు మూల యుగంధర్ మేదర శ్రీనివాస్ జమ్మికుంట రమేష్ దారావత్ రామదాస్

## మునుగోడు నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి పల్లె వెలుగు బస్సు ను నడిపించాలి

▶▶ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం




**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
మునుగోడు నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి పల్లె వెలుగులు బస్సులు నడిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మంగళవారం మండలంలోని గూడపూర్ , కొరటికల్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గం లో గ్రామానికి మధ్య ఉన్న రోడ్లు గుంతల మయంగా మారడంతో రోడ్ల వెంట ప్రయాణం చేయడానికి అంతరాయం గా ఆ రోడ్ల నిర్మాణం కు నిధులు కేటాయించి రోడ్లను మరమదులు చేయించాలని సూచించారు . నియోజ వర్గంలోని అన్ని గ్రామాలకు మురికి కాల్వ నిర్మాణం , సీసీ రోడ్ల నిర్మాణం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కు 5 లక్షలు , అర్హులైన వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు అనాధ కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విజయదశమి దృష్టిలో అధికారులు గ్రామాలలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచి నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు మద్ద ధర అనేందుకు సిసిఐ , ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. పత్తి క్వింటలకు 12,500 వరి ధాన్యముకు 2850 మద్దతు ధర ప్రతి పంటకు 1000 రూపాయల బోనస్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , మండల కమిటీ సభ్యులు వేముల లింగస్వామి ,గూడపూర్ గ్రామ కార్యదర్శి పగడాల కాంతయ్య , కొరటికల్ గ్రామ కార్యదర్శి బోడిసె శివ , కట్ట కల్వకుంట్ల గ్రామ కార్యదర్శి పగిళ్ల మధు , పలివెల గ్రామ కార్యదర్శి పూల శ్రీను , కల్వలపల్లి గ్రామ కార్యదర్శి ఒంటెపాక అయోధ్య , కిష్టాపురం గ్రామ కార్యదర్శి పర్సనబోయిన లింగస్వామి , చల్మడ గ్రామ కార్యదర్శి కొంక రాజయ్య , కొంపెల్లి గ్రామ కార్యదర్శి పగిళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మానం




**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గోపాలరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ గా రెండు పర్యాయాలుగాసుమారు పన్నెండు సంవత్సరాలు సేవలందించి బదిలీపై వెళ్తున్న లక్ష్మిని సన్మానించిన జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్. ఈసందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ విది నిర్వహణలో అందరికీ ఆత్మీయంగా పలకరించుచు ఆసుపత్రికి వచ్చిన వారికి మనోధైర్యాన్ని ఇస్తూ కుటుంబ సభ్యురాలుగా కలిసి ఉండి విధుల్లో భాగంగా వేరే ప్రాంతానికి బదిలీపై వెళుతున్న సందర్భంగా ఇన్ని సంవత్సరాలు చేసిన సేవలను గుర్తించుకొని చిరు సత్కారం చేయడమైనదని తెలిపారు. ఈకార్యక్రమంలో బుధారపు కార్తీక్, రోహిత్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## భీమా తో జీవితం సుఖమయం




**జమ్మికుంట, నేటిధాత్రి:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు, సంఘంలోని సభ్యులు భీమా తప్పనిసరిగా చేసుకోవాలని, బీమా తో జీవితం సుఖమయంగా ఉంటుందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సంఘాలలో, వీధి వ్యాపారులకు లోన్ అందించాలని, లోన్ అందరూ కట్టే విధంగా చూడాలని అన్నారు. సంఘంలో ఉన్న సభ్యులతో పాటు వీధి వ్యాపారులు కూడా ఇన్సూరెన్స్ చేసుకునేలా చూడాలని అయన అన్నారు. ఈ సమావేశంలో మెప్మా ఇంచార్జి టిఎంసి మానస, పలు బ్యాంకుల మేనేజర్లు, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, సీఎల్ ఆర్పీలు, టౌన్ కమిటీ సభ్యుడు సలీం, ఆర్పీలు, వీధి వ్యాపారులు పలువురు పాల్గొన్నారు.

## ధర్మారావుపేటలో జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్య స్థితిగతులపై టెస్ట్ లు చేయించుకోవాలని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ కు డాక్టర్లు కంటి బీపీ పరీక్షలు చేశారు గ్రామంలోని సుమారు 250 మందికి డాక్టర్లు సిబ్బంది కంటి పరీక్షలు బీపీ షుగర్ ఈసీజీ బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు

## కేటీఆర్ కు సీఎం కుర్చీపై ఉన్నసోయి సిరిసిల్ల జనాలపై లేకపోవడం దురదృష్టకరం

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
అధికార దాహం తీరని కల్వకుంట్ల తారక రామారావుకు సీఎం కుర్చీపై ఉన్న సోయి సిరిసిల్ల ప్రజానీకంపై లేకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు కనబడడం లేదంటూ ..స్థానిక నియోజకవర్గ ప్రజలే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయాన్ని కేటీఆర్ గమనించాలన్నారు. కేటీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపైన విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కుటుంబ పాలన, ఫామ్ హౌస్ రాజకీయాలు రావని తెలిపారు.



ప్రజాపాలనను అందిస్తున్న రేవంత్ రెడ్డిపై విమర్శలు మానుకుని..నిన్ను నమ్మి ఓట్లు వేసిన సిరిసిల్ల ప్రజలకు సేవ చేసుకోవాలని గాజుల మల్లయ్య గౌడ్ హితవు పలికారు.

## వేములవాడ రాజన్న ఆలయ ప్రసాదం భద్రమేనా..?

▶▶ ప్రసాదంలో వాడే నెయ్యి నాణ్యత పై అధికారులు దృష్టి పెట్టాలి భక్తులు

**వేములవాడ, నేటిధాత్రి:**
తిరుమల లడ్డులో కల్తి నెయ్యి వ్యవహారం రాష్ట్రమంతటా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో యాదాద్రి ఆలయ అధికారులు సైతం నెయ్యి వ్యవహారంలో అప్రమత్తమయ్యారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లడ్డు తయారీకి వినియోగించే నెయ్యిని హైదరాబాద్లోని ఓ ల్యాబ్ కు పంపారు. అలాగే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డుల తయారీలో వినియోగించే నెయ్యిని కూడా ల్యాబ్ కు పంపించి పరిశోధించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారం రాష్ట్రమంతటా చర్చనీయాంశంగా మారడంతో ఆలయాల్లో అమ్మే




ప్రసాదాల నాణ్యత పై అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు..

## పారిశుధ్యం పై అధికారులు దృష్టి పెట్టాలి

**నిజాంపేట, నేటిధాత్రి:**
"స్వచ్ఛత హే సేవ" కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధం ప్రబలకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు.. ఈ మేరకు మంగళవారం నిజాంపేట మండలం లో ఆయన పర్యటించి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పై సంబంధిత మండల విద్యాధికారికి చరవాణి ద్వారా సంబోధించారు. అనంతరం మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రైమరీ స్కూల్లో పాల్గొన్నారు . ప్రైమరీ స్కూల్ పిల్లలు తడి చెత్త పొడి చెత్త గురించి విన్యాసాలు చేశారు అలాగే ప్రకృతి గురించి విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రాజిరెడ్డి, ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ హేమలత, పంచాయతీ కార్యదర్శి మమత, ఉపాధ్యాయులు మన్మధ, రజిని, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నెంబర్ 25 ను వెంటనే రద్దు చేయాలి




**తొర్రూర్ ( డివిజన్) నేటిధాత్రి:**
25 ఉత్తర్వులను సవరించాలని తొర్రూర్ మండలంలోని ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తొర్రూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి,పులి ముత్తిలింగం మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు (%+.ా.వీం.చీశీ. 25, పూర్తిగా అశాస్త్రీయంగా ఉన్నవి. ఈ ఉత్తర్వుల అమలువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుణాత్మక విద్యను పెంపొందించాలనే లక్ష్యం నెరవేరుటకు ఆటంకంగా ఉన్నది. 90 మంది విద్యార్థులు 5 తరగతులకు కేవలం ముగ్గురు (3) ఉపాధ్యాయులు మాత్రమే ఒకరోజులో 18 సబ్జెక్టు బోధించడం, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కార్యక్రమానికి సంబంధించి రిపోర్టులు తయారుచేయడం సాధ్యం కాదు.ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు బోధించేలా ఉపాధ్యాయులను నియమించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాథమికస్థాయిలో జిల్లాలవారీగా ఉపాధ్యాయుల సంఖ్య మరియు విద్యార్థుల సంఖ్య నిష్పత్తికి అనుగుణంగా మాత్రమే ఉపాధ్యాయుల సేవలను మరింత సమర్థవంతంగావినియోగించుకునే విధంగా ఉత్తర్వులను సవరిస్తూ తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఆయిల్ మారుతి

▶▶ ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన అల్లే స్వప్న ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ తో ఇల్లు మొత్తం కాలిపోయి ఇంటిలోని సామాను కూడా కాలిపోవడంతో తినడానికి తిండి కట్టుకోవడానికి బట్టలు ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి నెలకొనడంతో వారి పరిస్థితి గురించి సోషల్ మీడియాలో రావడంతో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదేశాల మేరకు రేగొండ మండల్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్ తిరుమలగిరి గ్రామంలోని అల్లే స్వప్న ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, బట్టలు, 25 కేజీల రైస్ బ్యాగ్ 3000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి వెన్నెపు రెడ్డి అర్జున్,చింత కింది రాజు,అఫ్రోజ్





## ప్రజా సమస్యల పరిష్కారం కై అహర్నిశలు కృషి

▶▶ సీపీఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య

**తొర్రూరు (డివిజన్), నేటిధాత్రి:**
ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ పట్టణ మహాసభలో కొమ్మనబోయిన యాకయ్యను పట్టణ కార్యదర్శిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మనబోయిన యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మరియు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు సీపీఎం పట్టణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పిన తొర్రూరు మండల కమిటీకి పట్టణ కమిటీకి జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో



ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణ కేంద్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.




# భారత్‌లో మంకీపాక్స్ తొలి కేసు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** ప్రాణాంతక వైరస్‌గా డబ్ల్యూహెచ్‌వో ఇటీవల ప్రకటించిన మంకీపాక్స్ క్లేడ్–1బీ రకం వైరస్ భారత్‌లో ప్రవేశించింది. కేరళలో మలప్పురం జిల్లాకు చెందిన 38 ఏండ్ల వ్యక్తికి గతవారం ఈ వ్యాధి నిర్ధారణ అయినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ అధికార ప్రతినిధి మ నీశ్ వర్మ సోమవారం మీడియాకు తెలిపారు. దుబాయ్ నుంచి వచ్చిన అతడిని గతవారం కేరళ ప్రభుత్వం మంకీపాక్స్ అనుమానిత కేసుగా గుర్తించి, ఐసోలేషలో ఉంచింది. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. భారత్‌లో ఇప్పటివరకు 30 ఎంపాక్స్ కేసులు వెలుగులోకి రాగా, అవన్నీ క్లేడ్–2 రకానికి చెందినవిగా వైద్య పరీక్షల్లో తేలింది.






# అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు
# రాకేశ్ శర్మ

**బెంగుళూరు, నేటిధాత్రి:**
అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రష్యాకు చెందిన సోయేజ్ టీ11 వ్యోమనౌక ద్వారా ఆయన సాల్యుట్–7 స్పేస్ స్టేషన్‌కు వెళ్లారు. 1982 ఏప్రిల్‌లో ఆయన ఆ ట్రిప్ చేశారు. 8 రోజులు అంతరిక్షంలో ఉన్న రాకేశ్ శర్మ.. ఆ స్పేస్ నుంచి భారత్‌ను ఫోటో తీశాడు. భారరహిత స్థితిలో శరీరంపై ఎటువంటి ప్రభావం పడుతుందన్న కోణంలో యోగా ఎక్స్‌సైజుల ద్వారా స్టడీ కూడా చేశాడు.

భారత వైమానిక దళానికి చెందిన రాకేశ్ శర్మతో పాటు మరో పైలెట్ రావిష్ మల్హోత్రా కూడా రష్యాలో శిక్షణకు ఎంపికయ్యారు. కానీ రాకేశ్ శర్మ మాత్రమే నింగిలోకి వెళ్లారు. ప్రస్తుతం తమిళనాడులోని కూనూరులో ఆయన నివాసం ఉంటున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. దాంట్లో అనేక అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

శిక్షణ కోసం రష్యా వెళ్లిన సమయంలో.. ఆ దేశ భాష అర్థం కాలేదన్నారు. కానీ శిక్షణ కొనసాగుతున్నా కొద్దీ.. రష్యన్ భాషపై పట్టు వచ్చిందన్నారు. ఇక రష్యాలో ఉన్న అతిశీతల వాతావరణాన్ని తట్టుకోవడం కూడా కష్టమైందేనన్నారు. వింటర్ సీజన్‌లో మైనస్ 30 ఉష్ణోగ్రతలో గడపాల్సి వచ్చినట్లు చెప్పారు. సాల్యుట్–7 స్పేస్ స్టేషన్ 1971లో తొలిసారి లాంచ్ చేశారు. 1991 వరకు ఆ స్పేస్ స్టేషన్ ఉన్నది. 1982లో రాకేశ్ శర్మ ఆ స్టేషన్‌లో భూమి చుట్టూ రౌండేశారు.

అంతరిక్షంలోకి వెళ్లి.. కిందకు చూస్తూ.. భూమి మీద హద్దులు ఏమీ కనిపించవని రాకేశ్ శర్మ తన ఇంటర్వ్యూలో ఓ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవన్నారు. సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు వస్తున్నాయని, ఒకవేళ స్పేస్ ప్రోగ్రాముల్లో దేశాలు పోటీపడితే, ఇలాంటి సమస్యలు అంతరిక్షంలో కూడా వస్తాయన్నారు.

హీలియంతో పాటు అరుదైన కొన్ని ఖనిజాలు భూమి మీద అంతరిస్తున్నాయని, వాటి కోసం అంతరిక్షంలోని ఆస్టరాయిడ్స్‌పై భవిష్యత్తులో మైనింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు శర్మ అంచనా వేశారు. జాతీయ జెండాలను ధరించి అంతరిక్షానికి వెళ్తే, అప్పుడు సమస్యలు అక్కడ కూడా వస్తాయన్నారు. అందుకే స్పేస్ పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒకవేళ ప్రపంచ దేశాలన్నీ కలిసి అంతరిక్ష పరిశోధనలు చేపడితే, అక్కడ ఉన్న వనరుల్ని భూమికి తీసుకువస్తే, అప్పుడు భూమిపై సమస్యలు తొలిగిపోతాయన్నారు. లేదంటే భూమి మీద ఉన్న పరిస్థితులే అక్కడ కూడా తయారవుతాయన్నారు.

శాటిలైట్ టెక్నాలజీలో ఇండియా మంచి స్థితిలో ఉన్నదని, అంతరిక్షంలో ఎక్కువ కాలం మనుషులు జీవించవచ్చు అన్న సమాచారం రష్యా వద్ద ఉన్నదని, అమెరికా వద్ద అత్యాధునిక టెక్నాలజీ ఉన్నదని రాకేశ్ శర్మ తెలిపారు. భారతీయుడిగానో, రష్యన్‌గానో, చైనీస్, అమెరికా పౌరుడిగానో స్పేస్‌లోకి వెళ్లవద్దు అని, భూమి నుంచి వెళ్లిన మనుషులుగా అంతరిక్షానికి వెళ్లాలని, అలాంటి మార్పు రావాలని, ఎందుకంటే భూమి నుంచి వేల కిలోమీటర్ల దూరం వెళ్లి అక్కడ నేను భారతీయుడిని, రష్యన్‌ను, చైనా, అమెరికా దేశస్థుడని చెప్పుకోలేమన్నారు.

రాకేశ్ శర్మకు హీరో ఆఫ్ ద సోవియేట్ యూనియన్ అవార్డు దక్కింది. రష్యాకు చెందిన మిగ్–21, మిగ్–23, మిగ్–27 యుద్ధ విమానాలను నడిపినట్లు చెప్పారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో 21 సార్లు మిగ్–21 యుద్ధ విమానాన్ని నడిపినట్లు వెల్లడించారు. మిగ్–21 విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డానని, ఎందుకంటే దాంట్లో అన్నీ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నట్లు చెప్పారు.





# 1600 టార్గెట్లపై ఇజ్రాయిల్ అటాక్
## 492కు చేరిన మృతుల సంఖ్య

**బీరట్, నేటిధాత్రి:**
లెబనాన్‌లోని హెజ్‌బొల్లా టార్గెట్లను ఇజ్రాయిల్ అటాక్ చేసింది. సుమారు 1600 టార్గెట్లపై ఇజ్రాయిల్ వైమానిక దళాలు దాడి చేశాయి. ఆ దాడుల్లో మృతిచెందిన వారి సంఖ్య 492 చేరుకున్నది. మరోవైపు వేల సంఖ్యలో జనం ఇండ్లను విడిచి వెళ్తున్నారు. 2006 నుంచి మిలిటెంట్ సంస్థ హిజ్‌బొల్లా నిర్మించిన రహస్య ప్రదేశాలను కూల్చివేస్తున్నట్లు ఇజ్రాయిల్ తెలిపింది. ఇజ్రాయిల్ వైమానిక దాడికి ప్రతీకారంగా, హిజ్‌బొల్లా సుమారు 200 రాకెట్లను వదిలింది. ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య భీకర యుద్ధం సాగుతుండగా, ప్రపంచ దేశాలు శాంతి సందేశాన్ని వినిపించాయి. దాడుల్ని ఆపాలని రెండు దేశాలను కోరాయి.

ఇజ్రాయిల్ దాడిలో మరణించిన వారిలో 35 మంది చిన్నారులు, 58 మంది మహిళలు ఉన్నారు. సుమారు 1645 మంది గాయపడ్డారు. దీంట్లో సాధారణ పౌరులు ఎంత మంది ఉన్నారో ఇంకా స్పష్టంగా తెలియదు. దాడుల వల్ల వేల సంఖ్యలో కుటుంబాలు చెల్లాచెదురు అయినట్లు ఆరోగ్యమంత్రి ఫిరాస్ అబియాద్ తెలిపారు. లెబనాన్‌ను మరో గాజాగా మార్చవద్దు అని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తెలిపారు. కొన్ని ఇండ్లల్లో హిజ్‌బొల్లా మిలిటెంట్లు.. మిస్సైళ్లు దాచిపెట్టారు. ఆ క్షిపణులకు చెందిన ఫోటోలను ఐడీఎఫ్ దళాలు రిలీజ్ చేశాయి.

## అతి వాడకంతో.. యాంటీ బయోటిక్స్ పనిచేయని పరిస్థితి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
మనం ఏదైనా వ్యాధి బారినపడ్డా, శరీరం లోపలి అవయవాలకు ఇన్‌ఫెక్షన్లు సోకినా.. వాటి నుంచి మనల్ని కాపేడేవి 'యాంటీ బయోటిక్స్'. అయితే, వీటి అతి వాడకంతో.. సమయానికి ఔషధాలు పనిచేయని పరిస్థితి నెలకొన్నదని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా నివేదిక వెల్లడించింది. యాంటీ బయోటిక్స్ దుర్వినియోగం వ్యాధికారక క్రిముల సామర్థ్యాన్ని పెంచిందని, ఈ నేపథ్యంలో మూత్రనాళాలు, రక్తనాళాల ఇన్‌ఫెక్షన్స్, టైఫాయిడ్, న్యుమోనియా వ్యాధులు సాధారణ యాంటీ బయోటిక్స్‌కు లొంగటం లేదని తెలిపింది. ఔషధాల్ని తట్టుకునే శక్తి వ్యాధి కారక క్రిముల్లో ఏర్పడిందన్న సంగతి నివేదిక పేర్కొన్నది. ఈ వ్యాధులను నయం చేయటం ముందు ముందు సవాల్‌గా మారుతుందని నివేదిక



అభిప్రాయపడింది. దేశంలో యాంటీ బయోటిక్స్ నిరోధకతకు సంబంధించి ఐసీఎంఆర్ నుండి వెలువడిన 7వ నివేదిక.

# దేశంలో అత్యంత అందమైన ఆరు రైలు ప్రయాణాలివే!

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** దేశంలో అత్యంత అందమైన రైలు ప్రయాణాల్లో కొన్నింటి జాబితాను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. ఆరు ప్రయాణాలను ఈ జాబితాలో పేర్కొన్న ఆయన.. మొదటి స్థానంలో గుజరాత్‌లోని కచ్‌లో తెల్లటి ఇసుక ఎడారి మీదుగా సాగే రైలు ప్రయాణానికి చోటు కల్పించారు. తర్వాత యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన నీలగిరి మౌంటైన్ రైల్వే, జమ్ము కశ్మీర్‌లో బనిహాల్ నుంచి బద్‌గాం వరకు జరిగే ప్రయాణం, గోవా దూద్‌సాగర్ జలపాతం మీదుగా వెళ్లే రైలు, కేరళలోని కప్పిల్‌లో కొబ్బరి తోటల నుంచి సాగే రైలు ప్రయాణం, హిమాచల్‌ప్రదేశ్‌లో కల్క నుంచి సిమ్లా వరకు ఉన్న టాయ్ ట్రెయిన్ గురించి ఆయన పోస్ట్ చేశారు.



# సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చిన పడవ

▶▶ అందులో ఏముందో చూసి అధికారులు షాక్..!

**దేస్క్, నేటిధాత్రి:**
ఓ పడవ సముద్రంలో నుంచి ఒడ్డుకు కొట్టుకొచ్చింది. ఇది గమనించిన కొందరు నావికాదళానికి సమాచారం ఇచ్చారు. దాంతో నావికాదళం అధికారులు అక్కడికి చేరుకున్నారు. పెట్రోలింగ్ బోట్‌లో కొందరు నేవీ సిబ్బందిని కొట్టుకొచ్చిన పడవ దగ్గరికి పంపించారు. పడవ దగ్గరికి చేరుకున్న నేవీ అధికారులు అందులో ఏముందా అని చూశారు. అంతే ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఎందుకంటే ఆ పడవలో సుమారు 30 మృతదేహాలు ఉన్నాయి. పశ్చిమ ఆఫ్రికా దేశమైన సెనెగల్ తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సెనెగల్ రాజధాని నగరమైన డాకర్ తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో సముద్రంలో ఒక గుర్తు తెలియని పడవ కనిపించింది. సముద్రం ఒడ్డుకు కొట్టుకువస్తున్న ఆ పడవను స్థానికులు కొందరు గమనించి నేవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో అక్కడికి చేరుకున్న అధికారులు.. పెట్రోలింగ్ బోట్‌లో కొట్టుకొచ్చిన పడవ దగ్గరికి వెళ్లారు. అందులో కుప్పలు తెప్పలుగా మృతదేహాలను చూసి వాళ్లు షాకయ్యారు. ఏకంగా 30 మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయి. ఘటనపై నేవీ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆ పడవ ఎక్కడి నుంచి వచ్చిందో కనుగొనడంతోపాటు మృతుల సంఖ్యను నిర్ధారించే దిశగా విచారణ సాగుతోంది. కాగా, ఈ నెల ప్రారంభంలోనూ సెనెగల్ తీరంలో ఓ వలసదారుల పడవ నీట మునిగి సుమారు 37 మంది మృతిచెందారు. ఘర్షణలు, పేదరికం, ఉద్యోగాల కొరత లాంటి కారణాలతో పశ్చిమాఫ్రికా నుంచి అనేక మంది వలసదారులు అక్రమంగా విదేశాలకు వలసపోతుంటారు. ఈ క్రమంలో ఏదో జరిగి పడవలోని వారు చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.



# నారాయణపూర్‌లో ఎన్‌కౌంటర్



**ఛత్తీస్‌గఢ్, నేటిధాత్రి:**
ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మహిళా మావోయిస్ట్ సహా ముగ్గురు హతమయ్యారని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయంత్రం 4 గంటల సమయంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర అంతర్రాష్ట్ర సరిహద్దులోని అబుజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో కాల్పులు జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. సంఘటనా స్థలం నుంచి ఏకే 47 రైఫిల్‌తో పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారని.. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని పోలీస్ అధికారి పేర్కొన్నారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతంలో వేర్వేరు ఘటనల్లో 157 మంది మావోయిస్టులు హతమయ్యారని పోలీసులు వివరించారు.




## నాకు మొదట మెసేజ్ చేసింది చిరంజీవి

ఎవరు చేయాల్సిన పని వారు భయంతో, అటెన్షన్‌తో చేస్తే అంతా బాగానే ఉంటుంది. కానీ పక్కవాళ్లు చేస్తున్న పనిలో వేలు పెట్టి.. వాళ్ల పని వాళ్లు చేసుకోనివ్వకపోతేనే నష్టం అంటూ కొరటాల శివ దేవర ప్రమోషన్స్ ఇంటర్వ్యూలో కామెంట్ చేశాడని తెలిసిందే. అయితే కొరటాల కామెంట్స్ ఆచార్య సినిమాను ద్దేశించినవేనని.. పరోక్షంగా చిరంజీవి ని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశాడంటూ నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ కామెంట్స్‌పై సోషల్ మీడియాలో చర్చ నడుస్తుండగా.. వాటిపై క్లారిటీ ఇచ్చాడు కొరటాల శివ. తాజాగా దేవర ప్రమోషనల్ చిట్‌చాట్‌లో కొరటాల మాట్లాడుతూ.. ఆచార్య ఫెయిల్యూర్ తర్వాత మానసికంగా కృంగిపోయాను. నువ్వు ఖచ్చితంగా మంచి కమ్‌బ్యాక్ ఇస్తావ్ శివ అని నాకు మొట్టమొదటసారి మెసేజ్ చేసింది చిరంజీవి. ఆచార్య ఈవెంట్ సందర్భంగా చిరంజీవి చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు. ఆయనతో నాకు మంచి అనుబంధం ఉంది. ఒక్క సినిమా ఫెయిల్యూర్‌గా నిలిచినంత మాత్రాన మా మధ్య పగలు, ప్రతీకారాల్లాంటివి ఏమీ లేవు. అదంతా బయటివాళ్లు సృష్టించుకున్నదేనని క్లారిటీ ఇచ్చాడు. ఈ కామెంట్స్‌తో పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టేశాడు కొరటాల. బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో జోష్ మీదున్న కొరటాల శివ చిరంజీవి టైటిల్ రోల్‌లో ఆచార్య తెరకెక్కించాడని తెలిసిందే. రాంచరణ్, చిరు కాంబోలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. అయితే ఇటీవలే ఓ ఇంటర్వ్యూ తాను చేసిన కామెంట్స్‌ను వక్రీకరించి.. చిరంజీవి జోక్యం వల్లే ఆచార్య ఫ్లాప్ అయ్యిందంటూ ట్రోల్స్ చేస్తున్న నెటిజన్లకు కొరటాల శివ స్పష్టత ఇచ్చాడు . కొరటాల ముందుగా ఆచార్య సినిమాను రాంచరణ్‌తో తీయాలని ప్లాన్ చేసుకున్నాడు. అయితే సినిమా మొదలయ్యే సమయానికి రాంచరణ్‌తో కాకుండా తనతో చేయాలని కొరటాలను తానే కోరినట్టు చిరంజీవి ప్రకటించాడు. ఇదిలా ఉంటే మరోవైపు చిరంజీవి ఎలా చెబితే అలా చేశానని,, ఈ సినిమాకు ఆయనే అసలు డైరెక్టర్ అని అన్నాడు కొరటాల. దీంతో ముందుగా నవ్విన చిరంజీవి.. అయితే సినిమా ఫ్లాప్ అయిన తర్వాత మాత్రం అది డైరెక్టర్ ఛాయిస్. ఆయన ఏం చెబితే అదే చేశానని కామెంట్ చేయడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే.

### ప్రభాస్ తర్వాత తొలి భారతీయ నటుడిగా

## తారక్ అరుదైన ఫీట్

ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా స్టార్‌డమ్ సంపాదించుకున్న టాలీవుడ్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ . ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి అభిమానులు ఎప్పుడెప్పుడొస్తుందా..? అని ఎదురుచూస్తున్న చిత్రం దేవర. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం దేవర రెండు పార్టులుగా రానుండగా..దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. విడుదలకు ముందే రికార్డులతో హోరెత్తిస్తున్నాడు ఎన్టీఆర్. తాజాగా ఓవర్సీస్‌లో అరుదైన రికార్డు నమోదు చేశాడు. నార్త్ అమెరికాలో దేవర ప్రీ సేల్స్‌లో 2 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు తారక్. ప్రభాస్ తర్వాత వరుసగా రెండు సినిమాల (సలార్, కల్కి 2898 ఏడీ)తో ఈ ఫిగర్‌ను దాటిన తొలి భారతీయ నటుడిగా అదిరిపోయే ఫీట్‌ను సొంతం చేసుకున్నాడు తారక్. యూఎస్‌ఏలో దేవర ప్రీమియర్స్ సెప్టెంబర్ 26ను షురూ కానున్నాయి. యూఎస్‌ఏలో దేవర ప్రీమియర్స్ సెప్టెంబర్ 26ను షురూ కానున్నాయి. క్తంతో సముద్రమే ఎరుపెక్కిన కథ.. మా దేవర కథ.. అంటూ యాక్షన్ పార్టుతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచడమే కాదు సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.











## పారిస్ ఫ్యాషన్ వీక్‌లో బీటౌన్ మెరుపులు

### ఫ్లైయింగ్ కిస్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్యరాయ్, ఆలియా భట్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ బచ్చన్ ఫ్యాషన్ లుక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ సినీ వేడుకలోనైనా, ఫ్యాషన్ షోలోనైనా ఐష్ విభిన్న కాస్ట్యూమ్స్‌తో అలరిస్తుంటుంది. ఇక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, పారిస్ ఫ్యాషన్ వీక్ వంటి ప్రపంచ వేదికగా జరిగే ఫ్యాషన్ షోలకు కొత్త కళను తెస్తుంటుంది ఈ నీలి కళ్ల సుందరి . ఆయా వేడుకల్లో రెడ్ కార్పెట్‌పై అలా నడుచుకుంటూ వస్తుంటే కెమెరా కళ్లన్నీ ఐష్ వైపే ఉంటాయి.





తాజాగా ఐశ్వర్య పారిస్ ఫ్యాషన్ వీక్ లో సందడి చేసింది. పారిస్‌లోని ఐకానిక్ పలైస్ గార్నియర్ ఒపెరా హౌస్‌లో జరిగిన ఈ ఫ్యాషన్‌లో ర్యాంప్‌పై క్యాట్‌వాక్‌తో హొయలు పోయింది. బెలూన్ థీమ్ రెడ్ డ్రెస్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేక్షకులను నమస్తేతో పలకరించింది. ఫ్లైయింగ్ కిస్ ఇస్తూ సందడి చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇక ప్యారిస్ ఫ్యాషన్ వీక్‌లో మరో బాలీవుడ్ స్టార్ నటి అలియా భట్ కూడా సందడి చేశారు. లోరియల్ ప్యారిస్‌కు ప్రాతినధ్యం వహిస్తున్న అలియా.. మెటాలిక్ బ్లాక్ ఆఫ్ షోల్డర్ జంప్ సూట్‌తో గ్లామరస్ లుక్‌తో ఆకట్టుకుంది అమెరికన్ నటి, మోడల్ ఆండీ మెక్‌డోవెల్‌తో కలిసి ప్రేక్షకులకు ఫ్లైయింగ్ కిస్ ఇస్తూ ర్యాంప్ వాక్ చేసింది. ప్రస్తుతం అలియా ఫొటోలు, వీడియోలు వైరల్‌గా మారాయి.

## సూర్య లైనప్‌లో వరుస సినిమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య ఇప్పటికే శివ దర్శకత్వంలో చేస్తున్న కంగువ విడుదలకు రెడీ అయిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే మరోవైపు కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న సూర్య 44 లో కూడా నటిస్తున్నాడు. దీంతోపాటు సుధా కొంగర డైరెక్ట్ చేయనున్న సూర్య 43 కూడా ట్రాక్‌పై ఉంది. ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే సూర్య 45 సినిమా అప్‌డేట్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. సూర్య ఈ చిత్రాన్ని ఆర్జే బాలాజీ దర్శకత్వంలో చేయబోతున్నాడు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ విన్నర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. 24 మూవీ తర్వాత మరోసారి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఏఆర్ రెహమాన్-సూర్య కాంబోలో రాబోతున్న నాలుగో సినిమా ఇది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో థియేటర్లలో సందడి చేయనుంది సమాచారం. ఇక షూటింగ్ దశలో ఉన్న సూర్య 44లో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్న ఈ చిత్రాన్ని మేకర్స్ 2025 పొంగళ్ కానుకగా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## స్త్రీ-3 కోసం ఎదురుచూస్తున్నా

## నా కెరీర్‌కి అది ఊహించని వరం

“స్త్రీ-2’ నా కెరీర్‌కి ఊహించని వరం. ఈ స్థాయి విజయాన్ని నేనెన్నడూ ఊహించలేదు. ఖాన్ సినిమాలకు వచ్చే కలెక్షన్లు కథానాయిక నేపథ్య చిత్రానికి రావడం నిజంగా ఆశ్చర్యం. ప్రస్తుతానికి దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆరోస్థానంలో ‘స్త్రీ-2’ ఉంది. ఇంకా వసూళ్లు బాగానే ఉన్నాయని, ఈ లెక్కలు కూడా మారే ఛాన్సుందని చెబుతున్నారు.’ అంటూ ఆనందం వెలిబుచ్చింది శ్రద్ధా కపూర్. ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం “స్త్రీ -2’. 2018లో వచ్చిన హిట్ సినిమా ‘స్త్రీ’ చిత్రానికి ఇది సీక్వెల్. రాజ్‌కుమార్‌రావ్ కీలకపాత్ర పోషించిన ఈ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకుడు. ఆగస్ట్ 15న విడుదలైన ఈ సినిమా 39రోజుల్లో 604కోట్ల షేర్, 713కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది. తాజా ఇంటర్వ్యూలో ఈ విజయం గురించి శ్రద్ధా ఆసక్తికరంగా మాట్లాడింది. ‘పెద్ద స్టార్లు లేకపోయినా కథను ఆసక్తికరంగా చెబితే జనం ఆదరిస్తారని ‘స్త్రీ 2’తో రుజువైంది. ఈ ఫ్రాంచైజీ కొనసాగుతూనే ఉండాలని కోరుకుంటున్నా. ‘స్త్రీ 3’కోసం నేనూ ఈగర్లీ ఎదురు చూస్తున్నా.’ అని చెప్పుకొచ్చింది శ్రద్ధా.

# “చేనేత సొమ్ములో ”... చేతి వాటం”..ఎపిసోడ్-1

# “టెస్కో మంట”..

# “మంత్రి కి తంట”?








మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## అమాయక మంత్రి ..ఆడిస్తున్న అధికారి?



విజిలెన్స్ ఎంక్వైరి అధికారులు

- “టెస్కో”లో కోట్లు కొట్టేసిందెవరు?
- చేనేతల పొట్టకొట్టిందెవరు?
- నేతన్నల పేరు చెప్పి మెక్కిందెవరు?
- “భారీ కుంభకోణానికి” బాధ్యులెవరు?
- “ఆడిట్” లేకుండా అడ్డగోలుగా సంపాదనకు ఎగబడిందెవరు?
- సొమ్ముకు బదులు “బంగారు బిస్కెట్ల” బాగోతం ఏమిటి?
- “బోగస్ సంస్థల” వెనకున్న వాళ్లెవరు?
- మంత్రి “తుమ్మల” ప్రకటన తర్వాత చర్యలేవి?
- విచారణాధికారిని పక్కన పెట్టిందెవరు?
- “టెస్కో”లో ఏం జరుగుతోంది!
- “జయేష్ రంజన్” ఆదేశాలు బుట్ట దాఖలు చేసిందెవరు?
- “విజిలెన్స్ ఎంక్వైరీ” ఎందుకు ఆగింది?
- ఎంక్వైరీ అధికారులను తొలగించాల్సిన అవసరం ఏమివచ్చింది?
- **“సిబిఐ”కి అప్పగిస్తేనే అన్ని విషయాలు బయటకొస్తాయి?**

ఏ రోజునుంచైతే తగ్గానో...ఆ రోజు నుంచి నెగ్గడం మర్చిపోయాను అంటే ఇదేనేమో! ఈ కష్టం పగవాడికి కూడా రావొద్దేమో!!

ఆ మంత్రికి తెలంగాణ ప్రజల్లో మంచి పేరే వుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆ కుటుంబానికి రాజకీయంగా గొప్ప కీర్తి వుంది. కొన్ని దశాబ్దాలుగా ఆ కుటుంబం ప్రజాసేవలో ముందు వరుసలో వుంది. ఇప్పటి వరకు రాజకీయంగా వెలెత్తి చూపలేనంత పరువు ప్రతిష్ఠ వుంది. రాజకీయాలలో ప్రజాసేవలో తన తండ్రిని కోల్పోయిన త్యాగం ఆ కుటుంబానికి సొంతం. ప్రజల్లో ఆ కుటుంబం మీద ఎంతో నమ్మకం, విశ్వాసం వుంది.

రాజకీయంగా ఎలాంటి నాయకుడికైనా కొన్ని సార్లు విమర్శలు తప్పవు. ఈ నాయకుడుపై ఉమ్మడి రాష్ట్రంలో గాని, ఇప్పుడు గాని పెద్దగా విమర్శలు లేవు. సమర్థవంతమైన నాయకుడు అనే గుర్తింపే వుంది. ఉన్నత విద్యావంతుడు. సమస్యల మీద అవగాహన వున్న నాయకుడు. అదృష్టం కలిసివస్తే ముఖ్యమంత్రి కూడా అయ్యేందుకు అన్ని అర్హతలున్నాయి. ఇప్పటికే రాజకీయంగా ఆయన ఎదగాల్సినంత ఎదగలేదు. రెండు సార్లు మంత్రి పదవి అనుభవిస్తున్నా తగిన స్థానం దక్కలేదు. కీర్తి ప్రతిష్ఠలకు కొదువలేదు. అయినా రాజకీయంగా వెనకబడుతున్నాడు. తగినంత గుర్తింపు రావడం లేదు అని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు మధనపడుతుంటారు.

ఒక రకంగా చెప్పాలంటే రాజకీయంగా నెంబర్‌వన్ స్థానంలో వుండాల్సిన నాయకుడే...కానీ తనకు ప్రమేయం లేని అంశాలు తన మెడకు చుట్టుకునేలా వున్నాయి. ఆ సమస్యలు ఆయనను కలవరపెడుతున్నాయి. తన రాజకీయ జీవితానికి ముగింపు పలికేలా వున్నాయి. ఎందుకంటే ఎంతటి నేతలనైనా కడిగేయగల నాయకుడుగా పేరుంది. అవినీతికి ఆమడ దూరం వుంటాడనే అభిప్రాయం అందరిలోనూ వుంది. అలాంటి నాయకుడు వివాదాల మధ్య ఇరుక్కుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఎవరికీ చెప్పుకోలేడు. నాకు సంబంధం లేదని తేల్చేయలేడు. అందుకే అటు చెప్పుకోలేక, ఇటు చక్కదిద్దుకోలేక సతమతమౌతున్నాడు. ఉజ్వలమైన తన రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందేమో? అని మధనపడుతున్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు అప్పటి పాలకులను అడుగడుగునా నిలదీసిన ఆ నాయకుడు ఇప్పుడు నోరు మెదపడానికి కూడా ఇబ్బంది పడుతున్నాడు. తాను మంత్రిగా వున్నప్పటికీ సరిదిద్దుకునే అవకాశం లేని సమస్యలను ఎదుర్కొంటున్నాడు. భయటపడలేని పరిస్థితులు ఎదురౌతాయని ఆందోళన చెందుతున్నారు. రాజకీయమా! కుటుంబమా అని తర్జనభర్జన పడుతున్నాడు. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా వుంది. రాజకీయంగా ఆయనకు పదవులు రావాలి. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలి. అనే దృక్పథంతో వున్న ఆ నాయకుడికి “టెస్కో”లో జరిగిన కుంభకోణం మూలంగా తలపట్టుకుంటున్నారు. తలెత్తుకోలేని పరిస్థితి వస్తుందని భయపడుతున్నాడు.






**హైదరాబాద్,నేటిధాత్రి:** ఏ రోజు నుంచి తగ్గడం మొదలు పెట్టానో...అప్పటి నుంచి నెగ్గడం మర్చిపోయాను అని పెద్దలు చెప్పిన ఓ సామెత వుంది. అది ఇదేనేమో! అలాంటి కష్టం పగవారికి కూడా రాకూడదని కోరుకుంటారు. ఆ మంత్రికి తెలంగాణ రాజకీయాల్లో మంచి పేరుంది. ప్రజల్లో మంచి గుర్తింపు వుంది. ఆ నాయకుడు మా నాయకుడు అని గొప్పగా చెప్పుకునే అనుచర గణం వుంది. అంతే కాదు ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో గొప్ప పేరుంది. రాజకీయంగా గొప్ప కీర్తి కూడా వుంది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఆ కుటుంబం త్యాగాలు కూడా చేసింది. కుటుంబ పెద్దను కూడా కోల్పోవాల్సివచ్చింది. ఈ తర్వాత మలి తరం నాయకుడు ప్రజా సేవలోకి వచ్చారు. ఇప్పటి వరకు ఆ కుటుంబాన్ని రాజకీయంగా వెలెత్తిచూపిన వారు లేరు. ప్రజల్లో ఆ కుటుంబం మీద అచెంచలమైన విశ్వాసం, నమ్మకం కూడా వున్నాయి. ఆ ఉమ్మడి జిల్లాలో ప్రజా సేవలో ఆ కుటుంబం ముందున్నది. అంత గొప్ప నాయకత్వం ఆకుటుంబానిది. మలితరం నాయకుడుగా ప్రజల మన్ననలు పొందిన ఈ నాయకుడు ఉమ్మడి రాజకీయాల్లో కూడా క్రియాశీల పాత్ర పోషించారు. కాంగ్రెస్‌లో కీలక భూమిక పోషిస్తూ వచ్చారు. తమది కాంగ్రెస్ కుటుంబం అనేందుకు ఆయన పదేళ్ల కాలంలో పార్టీలోనే వున్నారు. ఏనాడు ఆ నాయకుడి మీద ఎలాంటి రాజకీయ విమర్శలు కూడా లేవు. ప్రస్తుతం మంత్రిగా వున్న ఆ నాయకుడికి సమర్థవంతమైన పాలకుడుగా, నాయకుడుగా కూడా మంచి పేరుంది. ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ సమస్యల మీద, ప్రజా సమస్యల మీద ఇప్పుడున్న మంత్రి వర్గంలో ఎక్కువ అవగాహన వున్న నాయకుడు ఆ మంత్రి. గతంలో ఓసారి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా వివిధ శాఖలు నిర్వహించారు. శాసనసభ వ్యవహారాలలో ఆయన పాత్ర కూడా గొప్పది. ఇప్పుడు కూడా మంత్రిగా మరోసారి రాష్ట్ర ప్రభుత్వంలో కీలకస్థానంలో వున్నారు. అయినా ఆయనకు తగినంత గుర్తింపు లేదని, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు అంటుంటారు. మధనపడుతుంటారు. ఒక రకంగా ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల్లో ఆయన కూడా నెంబర్ వన్ స్థానం కోసం పోటీ పడుతున్న నాయకుడే.

**కలిసొస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కావాల్సిన నాయకుడే.**

కాని ఆయనకు సంబంధంలేని, తన ప్రమేయం లేని కొన్ని అంశాలు ఆయన మంత్రి పదవికి ఎసరు తెచ్చేలా వున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. తన రాజకీయ జీవితానికి ముగింపు పలికేలా వున్నాయన్న ఆందోళన వ్యక్తమౌతోంది. గత ప్రభుత్వ హయాంలో అంతా జరిగినా, అప్పుడు ఆయనకు వీసమెత్తు పాత్ర లేకపోయినప్పటికీ కుటుంబ పరంగా ఆయన పరువు బజారున పడనుంది. అవినీతి ఆరోపణలు విరుచుకుపడే అవకాశాలున్నాయి. గతంలో అవినీతి విషయంలో ఈ నాయకుడు ఒంటి కాలు మీద లేచేవారు. గత ప్రభుత్వ అవినీతిని నిత్యం ఎండగడుతూ వుండేవారు. కాని తనకు తెలియకుండానే తన అంశంలో ఎప్పుడో అప్పుడు నేను అబాసుపాలయ్యే పరిస్థితి వస్తుందని ఆయన కూడా ఊహించి వుండరు. అలాంటి నాయకుడు ఇప్పుడు అవినీతి కుంభకోణ వివాదంలో ఇరుక్కుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే వాటిపై ఎవరితో చెప్పుకోలేరు..నాకు సంబంధం లేని తేల్చేయలేరు. అటు చెప్పుకోలేక, ఇటు చక్కదిద్దుకోలేక సతమతమౌతున్నాడు. ఉజ్వలంగా వుండాల్సిన తన రాజకీయ భవిష్యత్తుకు ఆశనిపాతంగా టెస్కో వ్యవహారం మారుతుందా? అని ఆందోళన చెందుతున్నారు. ఒకప్పుడు టెస్కో విషయంలో ఈ నాయకుడు కూడా ఆరోపణలు గుప్పించిన సందర్భాలు కూడా వున్నాయి. ప్రతిపక్షంలో వున్నప్పుడు అప్పటి పాలకులను నిత్యం కడిగేసిన నాయకుడు ఇప్పుడు నోరు మెదపడానికి కూడా ఇష్టపడడం లేదు. తాను మంత్రిగా వున్నప్పటికీ సరిదిద్దుకోలేని స్థితిలో చిక్కుకొని లేని సమస్యలను ఎదుర్కొంటున్నారు. భయటపడలేని పరిస్థితులు ఎదురౌతాయా? అని ఆందోళన చెందుతున్నారు. దాంతో రాజకీయమా? కుటుంబమా?? అని తేల్చుకోలేక తర్జన భర్జనపడుతున్నారని సమాచారం. ఇప్పుడు ఆయన పరిస్థితి కరవమంటే కప్పకు కోసం, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా మారింది. రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి చేరాల్సిన సమయంలో ఆయనకు ఊహించని ఉపద్రవం ఎదురౌతుందని ఆయన కలలో కూడా అనుకోలేదు. రాష్ట్ర రాజకీయాలలో ఇంకా ఎంతో కాలం ప్రజా సేవ చేయాల్సిన నాయకుడు, తనకు సంబంధం లేని విషయం మూలంగా ఇబ్బందుల పాలౌతారా? ప్రజలనుంచి విమర్శలు ఎదుర్కొంటారా? వేచి చూడాలి. కాని ఆయన పాత్ర ఏమాత్రం లేని టెస్కోలో జరిగిన కుంభకోణం మూలంగా ఆయన తలపట్టుకుంటున్నారు. తలెత్తుకోలేని పరిస్థితి ఎదురౌతుందా? అని కలవరపడుతున్నారు.

**ఇదొక విచిత్రమైన సందర్భం. కానీ చిన్నా చితకా వ్యవహారం కాదు. చేసింది మంచి పని కాదు.**

టెస్కోలోవెలుగు చూసిన అవినీతి కుంభకోణం. ఒక వ్యవస్థను నిర్వీర్యం చేసిన దౌర్భాగ్యం. నమ్మి శాఖను అప్పగిస్తే నిండా ముంచిన వైనం. కోట్ల రూపాయలు దోచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న ఉదంతం. ఒకప్పుడు టెస్కోలో పెద్దఎత్తున అవినీతి జరుగుతోందని, జరిగిందని పదే పదే కొన్ని వందల సార్లు కాంగ్రెస్ నాయకులందరూ చెప్పిన మాటే. లెక్కలతో సహా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు అనేక సభల్లో , వేదికల మీద మాట్లాడిందే. అంతే కాదు ముఖ్యమంత్రి హొదాలో ఇటీవల అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశమే. గత ప్రభుత్వం పెద్దఎత్తున అవినీతి చేసిందని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మారు. ఆదరించారు. గెలిపించారు. పాలన అప్పగించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సంబంధిత చేనేత, జౌళి శాఖలో జరిగిన దానిపై దృష్టి పెట్టారు. ఆ శాఖ ప్రక్షాళనకు పూనుకున్నారు. జరిగిన అవినీతిని వెలికితీయాలని నిర్ణయం తీసుకున్నారు. శాఖలో సమూల మార్పులు చేశారు. ఉన్నతాదికారులను తప్పించారు. విజిలెన్స్ ఎంక్వౌరీకి ఆదేశాలు జారీ చేశారు. నూతన యంత్రాంగం అంతా తన పనులు తాను చేస్తున్న తరుణంలో మళ్లీ ఆ శాఖలోని ఉద్యోగులు పిడుగులాంటి వార్తను విన్నారు. ఆ శాఖ అధిపతిగా వున్న కమీషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీగా వెళ్లి తిరిగి మళ్లీ అదే సీట్లోకి వచ్చారు. తన ప్రతాపం చూపడం మొదలు పెట్టారు. తన అవినీతి చిట్టా బైటకు తీస్తున్న అదికారుల్లో కొంత మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. కొంతమందిని సస్పెండ్ చేశారని సమాచారం. అంటే ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా విజిలెన్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులను సదరు కమీషనర్ సస్పెండ్ చేయడం పెద్దఎత్తున వివాదానికి దారి తీసింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కమీషనరే, ప్రభుత్వం అప్పగించిన పనిని నిర్వర్తిస్తుంటే ఉద్యోగ పరంగా వేధింపులకు గురి చేయడాన్ని ఆ శాఖ ఉద్యోగులు మండి పడుతున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కమీషనర్‌తోపాటు, సహకరించిన ఉద్యోగులపై ప్రభుత్వం వేటు వేసింది. కమీషనర్‌కు స్థాన చలనం కల్పించినా, మంత్రి ఒత్తిడితో మళ్లీ అదే సీట్లోకి వచ్చింది. వేటు పడిన ఉద్యోగులకు మళ్లీ పోస్టింగులు ఇవ్వడం జరిగింది. అంటే ప్రభుత్వానికంటే కమీషనరే పవర్ ఫుల్ అని నిరూపిస్తోంది. పైగా కమీషనర్ మీద ఎంక్వౌరీలో పాలు పంచుకున్న ఓ మహిళా అదికారికి ఇప్పటి వరకు మూడు నెలలుగా జీతం ఇవ్వకుండా వేధిస్తున్నట్లు కూడా శాఖలో గుసగులాడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేత, జౌళిశాఖలో కీలకభూమికతోపాటు, పెద్దఎత్తున అవినీతికి కమీషనర్ పాల్పడనట్లు ప్రభుత్వం గుర్తించింది.

**ఏది నిజం..ఏది అబద్దం:**

**చేనేత సహకార సంఘాల్లో ముప్పైశాతానికి పైగా బోగస్ సంఘాలను గుర్తించినట్లు సాక్ష్యాత్తు వ్యవసాయ, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదికారికంగా ప్రకటించారు. విజిలెన్స్ ఎంక్వౌరీకి కూడా గతంలోనే ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో టెస్కో నుంచి వివిధ శాఖలకు వస్త్రాల రవాణాలో చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. వందల కోట్ల అవకతలను ప్రాథమికంగా గుర్తించినట్లు కూడా చెప్పారు. పైగా గతంలో చేనేత పేరు చెప్పి మరమగ్గాల మీద తయారైన వస్త్రాలను కొనుగోలు చేశారని కూడా తెలిసినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణలో 393 చేనేత సంఘాలు, 140 మాక్స్ సొసైటీలు, 135 చిన్న తరహా యూనిట్లున్నాయి. వీటిలో 30శాతం బోగస్ సంఘాలున్నట్లు ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఆ బోగస్ సంఘాల సృష్టివెనుక ఎవరున్నారన్నదానిపై కూడా విచారణ జరుగుతోంది. ప్రధానంగా వాటి రూపకల్పనలో కూడా ఉన్నతాధికారి పాత్ర నేరుగా వున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. రాష్ట్రంలో వున్న 393 చేనేత సంఘాలలో కేవలం 105 సంఘాలకు మాత్రమే పని కల్పించారని కూడా నివేదికలున్నాయి. వీటిని త్వరగా నిగ్గు తేల్చాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. కాని కమీషనర్ చేసిన పనికి సంబంధించి, ఆమె మీద వస్తున్న ఆరోపణల మూలంగా మంత్రి పరువు ప్రతిష్ట గోదావరిలో మునిగిపోతుందని ఆయన శ్రేయోభిలాషులు బాధపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఓ అడుగు ముందుకు వేసింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజిలెన్స్ ఎంక్వౌరీకి ఆదేశించారు. ఇదిలా వుంటే టిస్కోలో కోట్లు చేతులు మారినట్లు, అవినీతి జరిగినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తేల్చి చెప్పారు. చేనేతల పొట్ట కొట్టారని కూడా నిజాన్ని నిగ్గు తేల్చారు. 2016 నుంచి చేనేత శాఖలో ఆడిట్ జరగకుండా ఎందుకు తొక్కిపెట్టారు. ఆడిట్ జరగకుండా ఎందుకు అడ్డుకున్నారు? ఎవరు అడ్డుకున్నారు? అన్నది కూడా వెలుగు చూడాల్సిన అవసరం వుంది. విజిలెన్స్ అదికారులు ఇచ్చిన సూచనతో జయేష్ రంజన్ ఇచ్చిన ఆదేశాలు కూడా ఎందుకు బుట్టదాఖలయ్యాయి అన్నది తేలాల్సివుంది. ఈ మొత్తం అవినీతి, గందరగోళం మీద సిబిఐ ఎంక్వౌరీ జరిగితే అన్ని నిజాలు నిగ్గు తేలుతాయని చేనేత కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.**

చూద్దాం..ఏం జరుగుతుందో!!

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999